# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 357, పేజీలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) మంగళవారం - 11 - మార్చి - 2025


# కేసీఆర్ అలా చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు

## చేసిన తప్పులు, అప్పులను ఎన్ని రోజులు కప్పిపుచ్చుతారు

- బీఆర్ఎస్ ప్రాజెక్టులు పూర్తి చేసి ఉంటే సమస్య వచ్చి ఉండేది కాదన్న ముఖ్యమంత్రి
- కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా? అని ప్రశ్న
- పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తెలియదన్న ముఖ్యమంత్రి



హైదరాబాద్: తెలంగాణలో బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రాజెక్టులు పూర్తయి ఉంటే, ప్రస్తుతం నీటి విషయమై ఆంధ్రప్రదేశ్‌తో సమస్యలు తలెత్తేవి కావని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలోనే కేసీఆర్‌ను గద్దె దించి తాము అధికారంలోకి వచ్చామని ఆయన స్పష్టం చేశారు. కేసీఆర్‌ను విమర్శించేందుకు ముఖ్యమంత్రి స్థాయి సరిపోదా అని ఆయన ప్రశ్నించారు. మంద కృష్ణ మాదిగ అంటే తనకు గౌరవం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. అయితే, పోటీ పరీక్షల ఫలితాలకు, రిజర్వేషన్లకు ఎటువంటి సంబంధం లేదని ఆయన తేల్చి చెప్పారు. మంద కృష్ణ మాదిగ బీజేపీ నాయకుడిలా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు. గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు



## మొదటి కాగిత రహిత అసెంబ్లీ సెషన్ ..

- 15వ శాసనసభ 6వ సెషన్‌కి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాసనాథన్ అధ్యక్షత వహించారు
- బుధవారం 2025-26 సంవత్సరానికిగాను పుదుచ్చేరి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఎన్. రంగసామి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు

పుదుచ్చేరి : పుదుచ్చేరి సోమవారం మొదటి కాగిత రహిత అసెంబ్లీ సెషన్‌ను నిర్వహించింది. 15వ శాసనసభ 6వ సెషన్‌కి లెఫ్టినెంట్ గవర్నర్ కె.కైలాసనాథన్ అధ్యక్షత వహించారు. మంగళవారం కూడా అసెంబ్లీ సెషన్ కొనసాగనుంది. బుధవారం 2025-26 సంవత్సరానికిగాను పుదుచ్చేరి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఎన్. రంగసామి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మొదటి కాగిత రహిత సెషన్ కోసం స్పీకర్, ముఖ్యమంత్రి . మిగతా 2లో

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

2లో



## 12న జరిగే 'యువత పోరు'తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం: సజ్జల



- ఫీజు రీయింబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడదాం
- యూనివర్శిటీల లోపల లేదా బయట "యువత పోరు" పోస్టర్ ఆవిష్కరణ చేయాలి



2

## మహాకుంభ్‌లో గంగాజలం.. స్నానానికి యోగ్యమైందే : పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి

- 2023 నుంచి 2025 వరకు గంగా నది నీటి శుభ్రత కోసం రూ.7421 కోట్లు కేటాయింపు
- పీహెచ్ వాల్యూ, డిజాల్వ్ ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్, ఫీకల్ కోలిఫామ్ పరిమితులకు తగినట్లుగానే ఉన్నాయి
- ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన 10 సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల డేటాను కూడా మానిటర్ చేశారు




## అమెరికాలో కెనడా విలీనం.. ఏనాటికీ కాబోదు

ఆర్థిక మేధావి, కెనడాకు కాబోయే ప్రధాని మార్క్ కార్నీ.. బాధ్యతలు చేపట్టకముందే అమెరికాతో కవ్వింపు చర్యలకు దిగుతున్నారా?!. రాబోయే రోజుల్లోనూ డొనాల్డ్ ట్రంప్‌తో ఢీ అంటే ఢీ అనేందుకు ఆయన సిద్ధమవుతున్నారా?. తాజా విక్టరీ స్పీచ్‌లో ఆయన చేసిన వ్యాఖ్యలే ఈ వాదనకు బలం చేకూరుస్తున్నాయి.



## హిందీ భాషపై కేంద్రం తమిళనాడు వర్డ్స్ వార్

'మీది అనాగరికత.. మీది దురహంకారం..'

'వాళ్లకు (డీఎంకే నేతలకు) నిజాయితీ లేదు

తమిళనాడు విద్యార్థులపట్ల వారికి చిత్తశుద్ధి లేదు

## 420 హామీలు ఇచ్చినా అమలు చేసింది సున్నా

15 నెలల్లో రూ.1,50,000,00,00,000 అప్పు...

రేవంత్ సర్కారుపై కవిత విమర్శనాస్త్రాలు

రూ.1.5 లక్షల కోట్లు ఆవిరయ్యాయని ఆరోపణ

ఒక్క హామీని కూడా అమలు చేయకపోవడం సిగ్గుచేటు అని ఆగ్రహం



తెలంగాణ: తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 5 నెలలు గడిచినా, ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో ఘోరంగా విఫలమైందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మిగతా 2లో

# తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా చేస్తాం

## నేనే మెట్రో తెచ్చా అంటున్నారు.. ఆ మెట్రో ఎక్కడుందో?

- ' రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సహకరించడం లేదు
- తెలంగాణకు నిధులు తెస్తే ఆయనకు సన్మానం చేస్తాం
- ఢిల్లీకి 39 సార్లు కాదు 99 సార్లు వెళ్తాను. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావాల్సినవి తెచ్చుకుంటా
- రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని విమర్శ
- రాష్ట్ర అభివృద్ధి, నిధులపై చర్చకు సిద్ధమన్న రేవంత్ రెడ్డి



హైదరాబాద్: కేంద్ర మంత్రి, తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్‌రె డ్డిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సెటైర్లు వేశారు. కిషన్‌రెడ్డి.. మెట్రో తానే తెచ్చానని చెప్పుకుంటున్నాడని, ఆయన తెచ్చిన మెట్రో ఎక్కడుందో తనకైతే తెలియదంటూ చమత్కరించారు రేవంత్. మీడియాతో చిట్ చాట్ లో భాగంగా రేవంత్ మాట్లాడారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం కేంద్ర మంత్రిగా ఉన్న కిషన్‌రెడ్డి సహకరించడం లేదు. తెలంగాణకు నిధులు తెస్తే ఆయనకు సన్మానం చేస్తాం. ఇటీవల అఖిల పక్షం సమావేశం నిర్వహిస్తే కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ లో ఉండి రాలేదు. మిగతా 2లో

## నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు

మంగళగిరిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సులు

ప్రారంభించిన మంత్రి నారా లోకేశ్

- సీఎస్ఆర్ నిధుల కింద బస్సులు అందించిన మేఘా ఇంజినీరింగ్
- ఎయిమ్స్ కు ఒకటి, లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మరొకటి



మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గ పరిధిలో ఉచిత ఎలక్ట్రిక్ బస్సు సేవలను రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్ నేడు ఉండవల్లి నివాసంలో జెండా ఊపి ప్రారంభించారు. సుదూర ప్రాంతాల నుంచి మిగతా 2లో



## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద మరో రెండు మృతదేహాల గుర్తింపు

- ఫిబ్రవరి 22న ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద ప్రమాదం
- 8 మంది గల్లంతు
- నేటికి 17 రోజులుగా కొనసాగుతున్న సహాయక చర్యలు

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారు.. బడ్జెట్‌పై మాట్లాడతారు

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఢిల్లీలో చెల్లుబాటు కావడం లేదు
- రేవంత్‌ను చూసి తెలంగాణ ప్రజలు జాలి పడాలన్నారు
- రెండు జాతీయ పార్టీలదీ ఒకటే ధోరణి.. రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తున్నాయి



హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట ఢిల్లీలో చెల్లుబాటు కావడం లేదని ఎద్దేవా చేశారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రేవంత్‌ను చూసి తెలంగాణ మిగతా 2లో

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి నామినేషన్.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- నామినేషన్ దాఖలు చేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్
- సీపీఐ నుండి నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు
- పార్టీ తనకు అవకాశమిచ్చినా... ముందు పని చేస్తానని చెప్పా: విజయశాంతి
- గతంలో కాంగ్రెస్‌లో పని చేసినప్పటికీ ఏనాడూ పదవులు అడగలేదన్న విజయశాంతి
- గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పని చేశాం




హైదరాబాద్: తెలంగాణలో కాంగ్రెస్ ఎమ్మెల్యేల కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులుగా విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,



2

## ఆ మాట మాత్రం అడగొద్దు: నితిన్ గడ్కరీ

- పన్నులు తగ్గించాలని కోరవద్దని పరిశ్రమ వర్గాలకు గడ్కరీ సూచన
- పన్నులు తగ్గిస్తే, ఇంకా తగ్గించమని అడుగుతారని వ్యాఖ్య
- పన్నులు తగ్గిస్తే పేదలకు సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బంది అవుతుందన్న గడ్కరీ

## అమెరికాలో కెనడా విలీనం.. ఏనాటికీ కాబోదు

కెనడా: కెనడాను అమెరికాలో కలిపేసుకుంటామంటున్న అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు.. మార్క్ కార్నీ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. అధికార లిబరల్ పార్టీ ఆదివారం మార్క్ కార్నీ ని తమ నూతన అధ్యక్షుడిగా ఎన్నుకుంది. సుమారు 86 శాతం సభ్యుల ఓట్లతో.. భారీ మెజార్టీతో ఆయనకు విజయం కట్టబెట్టింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. విక్టరీ స్పీచ్‌లో కార్నీ ఏమన్నారంటే.. అమెరికా కెనడా కాదు. కెనడా ఏనాటికీ.. ఏ రూపంలోనూ అమెరికాలో భాగం కాబోదు. ఇతర దేశాలతో మేం(కెనడా) ఏ రకమైనా పోరాటం కోరుకోవడం లేదు. కానీ, .. అవతలివాళ్లు స్నేహ హస్తం వదులుకోవాలనుకుంటే మాత్రం.. మేమూ అందుకు సిద్ధంగానే ఉన్నాం. కాబట్టి.. అమెరికన్లు ఎలాంటి తప్పు చేయకూడదనే నేను కోరుకుంటున్నా. అది వాణిజ్యంలో అయినా.. హాకీలో అయినా.. కెనడాదే పైచేయి అనే విషయం మరిచిపోకూడదు” అని అన్నారాయన. ఈ క్రమంలో అమెరికాపై కెనడా ప్రతీకార సుంకాల విధింపు కొనసాగుతుందని ప్రకటించారాయన. “అమెరికన్లు మమ్మల్ని కాస్త గౌరవించాలి. వాణిజ్య ఒప్పందాలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా అమలు చేయాలి” అని కోరారు. అలాగే.. తన విజయ ప్రసంగంలో దేశ ఆర్థిక స్థితిగతుల గురించి మాట్లాడిన ఆయన.. కెనడాను ఎనర్జీ సూపర్ పవర్‌గా తీర్చిదిద్దుతానని, అందుకోసం ఎలాంటి కఠిన నిర్ణయాలకైనా సిద్ధమని ప్రతిజ్ఞ చేశారు. ఇదిలా ఉంటే కార్నీ తాజా వ్యాఖ్యలపై రాజకీయ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికాతో కయ్యానికి కాలు దువ్వడం ఏమాత్రం మంచిది కాదని సూచిస్తున్నారు. ఏమాత్రం రాజకీయ, పాలనానుభవం లేని మార్క్ కార్నీ దూకుడుగా కాకుండా ఆచితూచీ అడుగులేయాలని సూచిస్తున్నారు. లేకుంటే.. పరిస్థితులు చేజారిపోయే అవకాశం లేకపోలేదని హెచ్చరిస్తున్నారు.

# హిందీ భాషపై కేంద్రం తమిళనాడు వర్డ్స్ వార్

తమిళనాడు : నూతన జాతీయ విద్యా విధానం పైన, స్కూళ్లలో హిందీ భాష బోధన పైన కేంద్రం , తమిళనాడు ప్రభుత్వం మధ్య కొనసాగుతున్న వివాదం మరింత ముదిరింది. ఇదే విషయమై పార్లమెంట్ లో కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలు రెండు ప్రభుత్వాల మధ్య మాటల యుద్ధానికి దారితీశాయి. హిందీ భాష విషయంలో తమిళనాడు తీరు అనాగరికత అని కేంద్ర మంత్రి విమర్శిస్తే.. కేంద్రానిది దురహంకారం అని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ మండిపడ్డారు. ముందుగా కేంద్ర మంత్రి ప్రధాన్ లోక్‌సభలో మాట్లాడుతూ.. ‘వాళ్లకు (డీఎంకే నేతలకు) నిజాయితీ లేదు. తమిళనాడు విద్యార్థులపట్ల వారికి చిత్తశుద్ధి లేదు. తమిళనాడు విద్యార్థుల భవిష్యత్తును వాళ్లు నాశనం చేస్తున్నారు. భాషను అడ్డం పెట్టుకోవడమే వాళ్ల పని అయ్యింది. వాళ్లు రాజకీయాలు చేస్తున్నారు. ఇది దుర్మార్గం. వారు అప్రజాస్వామికంగా వ్యవహరిస్తున్నారు.’ అని వ్యాఖ్యానించారు. అంతేగాక డీఎంకేలో అంతర్గత కలహాలు ఉన్నాయని, గత ఎన్నికల సందర్భంగా ఇవి బయటపడ్డాయని ప్రధాన్ ఆరోపించారు. అంతర్గత కలహాలను కప్పిపుచ్చుకునేందుకే హిందీ భాషపై వివాదం చేస్తున్నారని విమర్శించారు. ప్రధాన్ వ్యాఖ్యలకు తమిళనాడు సీఎం స్టాలిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. ‘మీరు తమిళనాడు ప్రజలను అవమానిస్తున్నారు. గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ దీన్ని అంగీకరిస్తారా..?’ అని స్టాలిన్ ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన తన ఎక్స్ ఖాతాలో ఒక సుదీర్ఘ పోస్టు పెట్టారు. ఈ పోస్టుకు ప్రధాని మోదీని కూడా ట్యాగ్ చేస్తూ కొనసాగించారు. ‘నూతన జాతీయ విద్యా విధానం ప్రకారం మీ త్రిభాషా సూత్రం అమలు కోసం మేం ముందడుగు వేయలేం. త్రిభాషా సూత్రాన్ని అమలుపర్చాలని మాపై ఎవరూ ఒత్తిడి చేయలేరు.’ అని పేర్కొన్నారు. అదేవిధంగా తమిళనాడు స్కూళ్లలో హిందీ బోధనను అమలు చేయకపోతే విద్యాశాఖ నిధులు నిలిపివేస్తామని గత నెలలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చేసిన వ్యాఖ్యలను స్టాలిన్ గుర్తుచేశారు. ఆ వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్రమోదీ సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర మంత్రి వ్యాఖ్యలు బ్లాక్ మెయిల్ హెచ్చరికలని స్టాలిన్ ఆరోపించారు. ఇది కేంద్ర ప్రభుత్వం దురహంకారమని ఆయన మండిపడ్డారు.

## మహాకుంభ్‌లో గంగాజలం.. స్నానానికి యోగ్యమైందే : పార్లమెంట్‌లో కేంద్రం వెల్లడి

న్యూఢిల్లీ: ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమం వద్ద మహాకుంభ వేళ గంగా నది నీరు స్నానానికి యోగ్యంగా ఉన్నట్లు సెంట్రల్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇచ్చిన నివేదికను కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టింది. 2023 నుంచి 2025 వరకు గంగా నది నీటి శుభ్రత కోసం రూ.7421 కోట్లు కేటాయించినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. సమాజ్‌వాదీ పార్టీ ఎంపీ ఆనంద్ భదౌరియా, కాంగ్రెస్ ఎంపీ కే సుధాకర్ వేసిన ప్రశ్నకు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపిందర్ యాదవ్ సమాధానం ఇచ్చారు. సీపీసీబీ రిపోర్టు ప్రకారం.. పీహెచ్ వాల్యూ, డిజాల్వ్డ్ ఆక్సిజన్, బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్, ఫీకల్ కోలిఫామ్ పరిమితులకు తగినట్లుగానే ఉన్నట్లు తెలిపారు. అన్ని విలువల అమృత స్నానం చేసేందుకు అనుకూలంగా ఉన్నట్లు చెప్పారు. డీవో, బీఓడీ, ఎఫ్‌సీ ద్వారా నీటి నాణ్యత తెలుస్తుందన్నారు. కేంద్ర కాలుష్య నివారణ బోర్డు ఫిబ్రవరి 3వ తేదీన ఇచ్చిన నివేదికలో ప్రయాగ్‌రాజ్‌లోని నీటి నాణ్యతపై సందేహాలు వ్యక్తం చేసింది. నీటిలో మల శాతం ఎక్కువగా ఉందని, దీని వల్ల మహాకుంభ్ నీరు స్నానానికి అనువైనట్లుగా లేదని జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌కు సీపీసీబీ చెప్పింది. అయితే ప్రయాగ్‌రాజ్ నీటి నాణ్యతపై మళ్లీ ఫిబ్రవరి 28వ తేదీన కొత్త రిపోర్టును సమర్పించారు. ఆ రిపోర్టు ప్రకారం త్రివేణి సంగమ నీరు స్నానానికి అనువుగా ఉన్నట్లు సీపీసీబీ పేర్కొన్నది. వేర్వేరు తేదీల్లో, వేర్వేరు ప్రాంతాల నుంచి సేకరించిన శ్యాంపిళ్ల ఆధారంగా డేటాను విశ్లేషించినట్లు తెలిపారు. ప్రయాగ్‌రాజ్‌లోని శృంగవర్‌పుర్ ఘాట్ నుంచి దీనాఘాట్ వరకు వారానికి రెండు సార్లు శ్యాంపిళ్లను సేకరించారు. త్రివేణి సంగమ ప్రాంతం నుంచి కూడా నీటిని టెస్టింగ్ కోసం సేకరించారు. జనవరి 12వ తేదీ నుంచి మ్యానిటరింగ్ ప్రారంభమైంది. అమృత స్నానాలు జరిగిన రోజుల్లో నీటిని పరీక్షించారు. ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన 10 సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ల డేటాను కూడా మానిటర్ చేశారు. మహాకుంభ్‌లో వేస్ట్‌వాటర్‌ను ట్రీట్ చేసేందుకు ఉత్తరప్రదేశ్ సర్కారు పది సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లను ఏర్పాటు చేసింది. ఇక 21 డ్రైనేజీల ప్రదేశాల వద్ద వాటర్ ట్రీట్మెంట్ చేసింది. దీని కోసం ఏడు జియో ట్యూబ్‌లను అమర్చింది. నీటి శుభ్రత కోసం అడ్వాన్స్ స్థాయి ఆక్సిడేషన్ టెక్నిక్‌లను వాడినట్లు అధికారులు చెప్పారు.

## ఆ మాట మాత్రం అడగొద్దు: నితిన్ గడ్కరీ

ఢిల్లీ: ధనవంతుల నుంచి పన్నులు వసూలు చేసి పేదల అవసరాలకు వినియోగించడమే ప్రభుత్వం దార్శనికత అని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. జీఎస్టీ, ఇతర పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన పరిశ్రమ వర్గాలకు సూచించారు. అలా తగ్గిస్తే మరింత తగ్గించమని కోరతారని, ఇది మనుషుల తత్వమని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కాబట్టి పన్నులు తగ్గించాలని కోరవద్దని ఆయన అన్నారు. పేదల సంక్షేమం కోసం పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వానికి నిధులు అవసరమని వ్యాఖ్యానించారు. పన్నులు తగ్గించాలని తాము ప్రయత్నిస్తున్నప్పటికీ సాధ్యం కావడం లేదని తెలిపారు. పన్నులు తగ్గిస్తే సంక్షేమ పథకాలు అందించడం ఇబ్బందికరంగా మారుతుందని అన్నారు. దేశంలో లాజిస్టిక్స్ ఖర్చు రెండేళ్లలో తొమ్మిది శాతానికి తగ్గుతుందని పరిశ్రమ వర్గాలకు మంత్రి హామీ ఇచ్చారు. లాజిస్టిక్స్ ఖర్చు చైనాలో 8 శాతం కాగా, అమెరికా, ఐరోపా దేశాల్లో 12 శాతంగా ఉందని తెలిపారు. మూలధన పెట్టుబడులను పెంచడం ద్వారా భవిష్యత్తులో దేశంలో మరిన్ని ఉద్యోగాలను సృష్టించవచ్చని వ్యాఖ్యానించారు. భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడానికి దిగుమతులను తగ్గించి ఎగుమతులను పెంచాల్సి ఉందని ఆయన అన్నారు.

## ఎస్ఎల్బీసీ టన్నెల్ వద్ద మరో రెండు మృతదేహాల గుర్తింపు

నాగర్ కర్నూలు జిల్లా : నాగర్ కర్నూలు జిల్లా దోమలపెంట ఎస్ఎల్బీసీ టన్నెల్ 14వ కిలోమీటరు వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 22న జరిగిన ప్రమాదంలో 8 మంది గల్లంతైన సంగతి తెలిసిందే. నేటికి 17 రోజులుగా రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. నిన్న తొలి మృతదేహాన్ని వెలికి తీసిన రెస్క్యూ టీమ్, నేడు మరో రెండు మృతదేహాలను గుర్తించింది. తొలి మృతదేహాన్ని టన్నెల్ బోరింగ్ మెషీన్ ఆపరేటర్ గురుప్రీత్ సింగ్ ది గా గుర్తించారు. అతడి మృతదేహం లభించిన చోటే, మరో ఇద్దరి మృతదేహాలను గుర్తించారు. ఈ రెండు మృతదేహాలను నేడు వెలికితీయనున్నారు. కేరళ నుంచి కడావర్ డాగ్స్ ను తీసుకువచ్చిన తర్వాత సహాయకచర్యల్లో పురోగతి కనిపించింది. కేరళ పోలీస్ విభాగానికి చెందిన ఈ జాగిలాలు... మట్టిలో 15 అడుగుల కింద ఉన్న మృతదేహాల ఆనవాళ్లను కూడా పసిగట్టగలవు.

## 12న జరిగే ‘యువత పోరు’తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం: సజ్జల

తాడేపల్లి : ఈ నెల 12వ తేదీన వైఎస్సార్‌సీపీ తలపెట్టిన ‘యువత పోరు’ ద్వారా ప్రభుత్వాన్ని నిలదీద్దామని పార్టీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.. ఈ మేరకు ఆయన టెలికన్ఫరెన్స్ లో మాట్లాడారు. దీనికి వైఎస్సార్‌సీపీ ముఖ్యనేతలు, విద్యార్థి, యువజన విభాగం నేతలు, 13 యూనివర్శిటీల విద్యార్థి నాయకులు, మేధావులు, విద్యారంగం ప్రముఖులు హాజరయ్యారు. ‘12న జరిగే ‘యువత పోరు’తో ప్రభుత్వాన్ని నిలదీద్దాం. ఫీజు రీయంబర్స్‌మెంట్, నిరుద్యోగ భృతి, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం దిగివచ్చేవరకూ పోరాడదాం. యూనివర్శిటీల లోపల లేదా బయట “యువత పోరు” పోస్టర్ ఆవిష్కరణ చేయాలి. యూనివర్శిటీల నుంచి విద్యార్థులు ర్యాలీలో పాల్గొనేలా చూడాలి. అప్పుడే ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగి వారి సమస్యలు పరిష్కారమవుతాయి వైఎస్సార్‌సీపీ విద్యార్థి, యువజన విభాగాలు సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహించాలి’ సూచించారు సజ్జల రామకృష్ణారెడ్డి.

## అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై మంత్రుల కమిటీ కీలక నిర్ణయాలు



అమరావతి: ఏపీ పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ నేతృత్వంలో నేడు మంత్రుల కమిటీ సమావేశమైంది. దీనిపై మంత్రి నారాయణ స్పందిస్తూ... రాజధాని అమరావతిలో సంస్థలకు భూ కేటాయింపులపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. గతంలో 131 సంస్థలకు భూ కేటాయింపులు జరిగాయని వెల్లడించారు. అందులో 31 మందికి కేటాయించిన భూములను కొనసాగిస్తామని వివరించారు. రెండు సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్చామని తెలిపారు. మరో 16 సంస్థలకు కేటాయించిన భూముల లొకేషన్ మార్పు, విస్తరణపై నిర్ణయం తీసుకున్నామని మంత్రి నారాయణ వెల్లడించారు. 13 సంస్థలకు కేటాయించిన భూముల రద్దుకు నిర్ణయించామని అన్నారు. గత ప్రభుత్వం కక్ష సాధింపుతో రాజధాని విషయంలో మూడు ముక్కలాట ఆడిందని నారాయణ విమర్శించారు.

# కేసీఆర్ అలా చేసి ఉంటే ఏపీతో సమస్య వచ్చేది కాదు



గతంలో ఎప్పుడో విడుదలైన నోటిఫికేషన్లకు ఎస్సీ వర్గీకరణ అంశం వర్తించదని గుర్తించాలని సూచించారు. ఏదైనా చేయాలని చూస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయని ఆయన హెచ్చరించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ఏం మాట్లాడుతున్నారో తనకు తెలియదని ముఖ్యమంత్రి అన్నారు. కేటీఆర్, కిషన్ రెడ్డి కలిసి తిరుగుతున్నారని ఆయన ఆరోపించారు. ప్రాజెక్టులకు బడ్జెట్‌లో పరిమితమైన కేటాయింపులు ఉంటాయని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వాన్ని నిధులు అడుగుతున్నట్లు ఆయన తెలిపారు. గతంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ మేరకు నిధులు ఇవ్వాలని కోరుతున్నట్లు ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. 39 సార్లు కాకుంటే 99 సార్లు ఢిల్లీకి వెళతామని, నిధుల కోసం వెళితే తప్పేమిటని ఆయన ప్రశ్నించారు.

చేసిన తప్పులు, అప్పులను ఎన్ని రోజులు కప్పిపుచ్చుతారు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. “స్టేటస్ గురించి కేటీఆర్ మాట్లాడుతున్నారు. అసలు కేటీఆర్ ఎవరు? ఎక్కడి నుంచి వచ్చారు?” అంటూ సీఎం రేవంత్ ప్రశ్నించారు. అధికారం కోల్పోయిన అక్కసుతోనే కేటీఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అంతేకాక, కేసీఆర్ అసెంబ్లీలో వర్చస్సు చూపే స్థాయిలో లేరని వ్యాఖ్యానించారు. కేటీఆర్‌కు ఎలాంటి భయం లేదన్న వ్యాఖ్యలపై స్పందించిన సీఎం రేవంత్, “క్రిమినల్స్ ఎప్పుడూ కేసులకు భయపడరు. భయపడితే క్రైమ్ చేయరు. అందుకే కేటీఆర్ భయపడను అంటున్నారు” అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్ గురించి మాట్లాడటమే అనవసరమని ఎద్దేవా చేశారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను సమానంగా చూడడంలో బీజేపీ వైఫల్యం చెందిందని ఆరోపించిన సీఎం రేవంత్, “బుల్లెట్ ట్రైన్ గుజరాత్‌కు ఇచ్చారు. కానీ తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదు?” అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. తెలంగాణ చెల్లించే పన్నులతో పోల్చితే, కేంద్రం నుంచి రాబడే నిధులు ఎంత తక్కువగా ఉన్నాయో ప్రజలకు అర్థమయ్యేలా చర్చకు రావాలని సవాల్ విసిరారు. “కిషన్ రెడ్డికి ధైర్యముంటే ఈ అంశంపై చర్చకు రావాలి. నేను సీఎం భట్టి విక్రమార్క్‌తో సహా చర్చకు సిద్ధమే” అని ప్రకటించారు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎన్ని సార్లయినా ఢిల్లీకి వెళ్లేందుకు తాను వెనుకాడనని స్పష్టం చేశారు. “ఢిల్లీ వెళ్లడం వల్లనే హైదరాబాద్ అభివృద్ధికి అవసరమైన అనుమతులు రావడానికి సహాయపడింది” అని రేవంత్ అన్నారు. పట్టభద్రుల ఎన్నికల్లో అసలు పోటీకి కూడా దిగకుండా తప్పించుకున్నది బీఆర్ఎస్ కాదా?” అని రేవంత్ ప్రశ్నించారు. హరీశ్ రావు లాంటి నేతలు రాజకీయంగా తప్పించుకునేందుకు దొంగ దెబ్బ తీశారని విమర్శించారు. మందకృష్ణ మాదిగ చేసిన వ్యాఖ్యలను బీజేపీ వ్యాఖ్యలతో పోల్చుతూ, రెండు ఒకటేనని కొట్టిపడేశారు. ఏపీలో వర్గీకరణ సమస్యపై ఏ విధమైన చర్యలు చేపట్టలేదని తిప్పికొట్టారు. ఎస్ఎల్‌బిసి ప్రాజెక్టును గతంలోనే పూర్తి చేసి ఉంటే, కొండపల్లి ఘటనలో ప్రాణనష్టం జరిగేది కాదని రేవంత్ అన్నారు. అంతేకాకుండా, ప్రజల మరణాలను కూడా రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడం దురదృష్టకరమని ఆయన ఆక్షేపించారు. సీఎం రేవంత్ రెడ్డి చేసిన ఈ సంచలన వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో పెను సంచలనాన్ని సృష్టించాయి.

## తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా చేస్తాం

మొదటి పేజి తరువాయి

ఇటీవల అఖిల పక్షం సమావేశం నిర్వహిస్తే కిషన్‌రెడ్డి సికింద్రాబాద్ లో ఉండి రాలేదు. కేంద్ర మంత్రి మనోహర్ లాల్ కట్టర్ హైదరాబాద్ కు వచ్చేది కూడా కిషన్‌రెడ్డికి తెలియదా?, ఈటల వచ్చారు.. కానీ కిషన్‌రెడ్డి రాలేదు. మెట్రో నేనే తెచ్చానని కిషన్‌రెడ్డి అంటారు. నాకైతే జైపాల్ రెడ్డి తెచ్చిన మెట్రో కన్పిస్తోంది కానీ కిషన్‌రెడ్డి తెచ్చిన మెట్రో ఎక్కడుంది?, రీజనల్ రింగ్ రోడ్డు ఇచ్చామని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.. అదే ఇవ్వమని అంటున్నాం. అన్ని రాష్ట్రాలను కేంద్రం సమానంగా చూడటం లేదు. భూసేకరణ అడ్డుకుంటుంది ఈటల, లక్ష్మణ్. ప్రాజెక్టులు ముందుకు వెళ్ళకుండా అడ్డుకుంటుంది రాష్ట్ర బీజేపీ నేతలే. మూసీకి నిధులు తెస్తే కిషన్‌రెడ్డికి సన్మానం చేసి గండపిండేరం తొడుగుతాను. సబర్మతి, యమునా, గంగా ప్రక్షాళనకు నిధులు ఇస్తున్న కేంద్రం మూసీకి ఎందుకు ఇవ్వడం లేదు? అని రేవంత్ ప్రశ్నించారు. ఇక రేవంత్ తన ఢిల్లీ పర్యటనపై కూడా మాట్లాడారు. ఢిల్లీకి 39 సార్లు కాదు 99 సార్లు వెళ్తాను. ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి రాష్ట్రానికి కావాల్సినవి తెచ్చుకుంటా. రాష్ట్రానికి కావాల్సిన అనేక అంశాలను క్లియర్ చేసుకొని వచ్చాను. కుల గణన ప్రభావమే అన్ని పార్టీలు బీసీలకు టికెట్లు ఇచ్చాయి. హరీష్ రావు మోసం వల్లే గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో ఓడిపోయాం’ అని రేవంత్ పేర్కొన్నారు.

తెలంగాణకు నిధుల కోసం అవసరమైతే ధర్నా చేస్తాం: రేవంత్ రెడ్డి

తెలంగాణకు నిధుల విషయంలో అవసరమైతే, సందర్భం వస్తే ఢిల్లీలో ధర్నా చేస్తామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రానికి నిధులు రాకూడదని బీఆర్ఎస్ చూస్తోందని ఆరోపించారు. సీఎల్పీలో ఆయన మీడియాతో పిచ్చాపాటిగా మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, నిధులపై తాము చర్చకు సిద్ధమని చెప్పారు. ఈ అంశాలపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చర్చకు సిద్ధం కావాలని సవాల్ విసిరారు. కిషన్ రెడ్డితో చర్చకు తాను, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వస్తామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణకు అధిక నిధులు ఇచ్చినట్లు నిరూపిస్తే కిషన్ రెడ్డికి, బీజేపీ నాయకులకు సన్మానం చేస్తామని అన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా విజయశాంతి నామినేషన్.. హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరయ్యారు. శాసనసభలో ఎమ్మెల్యేల సంఖ్యా బలాన్ని బట్టి కాంగ్రెస్‌కు నాలుగు, బీఆర్ఎస్‌కు ఒక ఎమ్మెల్సీ దక్కనున్నాయి. తమకు వచ్చే నాలుగు సీట్లలో పొత్తు ధర్మం ప్రకారం కాంగ్రెస్ ఒక ఎమ్మెల్సీ స్థానాన్ని సీపీఐకి కేటాయించింది. సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నెల్లికంటి సత్యం నామినేషన్ దాఖలు చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఐతో కాంగ్రెస్ పొత్తు పెట్టుకుంది. తమకు రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని సీపీఐ కోరగా, కొత్తగూడెం మాత్రమే కేటాయించింది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక సీటును కేటాయిస్తామని హామీ ఇచ్చింది. ఈ హామీ మేరకు ఈ సీటును కేటాయించింది.

పార్టీ తనకు అవకాశమిచ్చినా... ముందు పని చేస్తానని చెప్పా: విజయశాంతి

పార్టీ అధిష్ఠానం తనకు గతంలో అవకాశం ఇచ్చినా వద్దని చెప్పి, ముందు పని చేస్తానని చెప్పానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత విజయశాంతి వెల్లడించారు. తాను గతంలోనూ కాంగ్రెస్ పార్టీలో పని చేశానని, కానీ ఏనాడూ ఇది కావాలని అడగలేదని అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఆమె మాట్లాడుతూ, గతంలో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దింపడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తాను తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరానని తెలిపారు. పార్టీ అధిష్ఠానం ఎప్పుడు ఏం నిర్ణయం తీసుకుంటుందో ఎవరికీ తెలియదని వ్యాఖ్యానించారు. ఎవరికి, ఎప్పుడు ఏ బాధ్యత ఇవ్వాలో అప్పుడే ఇచ్చి పని చేయించుకుంటుందని ఆమె అన్నారు. పార్టీలో ఉండి పదవులు రాని వారు కాస్త ఓపిక పట్టాలని సూచించారు. పార్టీ తనకు అవకాశం ఇచ్చినప్పుడే మాట్లాడాలని అనుకున్నానని, అప్పటి వరకు పని చేసుకుంటూ వెళ్లానని విజయశాంతి అన్నారు. అవకాశం కోసం ఎదురు చూశానని, ఇప్పుడు తనకు అవకాశం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఒక పద్ధతి ఉంటుందని, దాని ప్రకారమే అందరూ పని చేయాలని ఆమె అన్నారు. ప్రజల సమస్యకు పరిష్కారం చూపించే దిశగా తాము పోరాడతామని అన్నారు. ఒక ఆలోచన, ముందుచూపుతో రాష్ట్ర ప్రజల కోసం పలు సంక్షేమ పథకాలను కాంగ్రెస్ పార్టీ ప్రకటించి, అమలు చేస్తోందని అన్నారు.

## ఈ రాష్ట్రాలకు చల్లటి కబురు.. రాబోయే 3 రోజులు భారీ వర్షాలు..!

అమరావతి: ఎండాకాలం ప్రారంభమైంది. ఉదయం 10 గంటలు దాటిందంటే భానుడు ప్రతాపం చూపుతున్నాడు. సాయంత్రం 4 గంటల వరకు ఎండలు దంచికొడుతున్నాయి. మార్చిలోనే భారీగా ఎండలు ఉంటే.. ఏప్రిల్, మే నెలలో ఇంకెలా ఉంటాయోనని ప్రజలు భయపడిపోతున్నారు. అయితే ఎండాకాలం ముందు వాతావరణ శాఖ తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాలకు చల్లటి కబురు చెప్పింది. రాబోయే 3 రోజులు భారీ వర్షాలు పడుతాయని సూచించింది. 12న మధ్య తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్ ప్రాంతాల్లో భారీ వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షపాతం ఉంటుందని తమిళనాడులోని ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. తమిళనాడు తీరప్రాంతంలోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి నుండి మితమైన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. మార్చి 11న తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లో చాలా ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షపాతం అధికంగా ఉండే అవకాశం ఉందని తెలిపింది. మార్చి 12 నాటికి దక్షిణ తమిళనాడులోని కొన్ని ప్రదేశాలలో వర్షాలు కురుస్తాయని.. ఉత్తర తమిళనాడు, పుదుచ్చేరి, కారైకల్‌లో కొన్ని చోట్ల వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. నేడు (మార్చి 11) తెల్లవారుజామున దక్షిణ తమిళనాడులో ఉరుములతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ ’ లో తెలిపింది. ప్రభావిత జిల్లాల్లో కన్యాకుమారి, తిరునల్వేలి, తెన్‌కాసి, తూత్తుకుడి, విరుదునగర్, రామనాథపురం ఉన్నాయి. మార్చి 11-13 మధ్య కేరళ - మహే.. కోస్తా మరియు దక్షిణ ఇంటీరియర్ కర్ణాటకలో ఉరుములు, మెరుపులతో కూడిన తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

## మొదటి కాగిత రహిత అసెంబ్లీ సెషన్ ..

మొదటి పేజి తరువాయి



మంగళవారం కూడా అసెంబ్లీ సెషన్ కొనసాగనుంది. బుధవారం 2025-26 సంవత్సరానికిగాను పుదుచ్చేరి ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి ఎన్. రంగసామి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. మొదటి కాగిత రహిత సెషన్ కోసం స్పీకర్, ముఖ్యమంత్రి సహా మంత్రులందరి సీట్ల ఎదుట పోర్టబుల్ కంప్యూటర్‌లను అమర్చారు. సభ్యులు బడ్జెట్ నివేదికను చదవడానికి మౌలిక సదుపాయాలు కల్పించారు. వారు అడిగే ప్రశ్నలను కంప్యూటర్‌లో నమోదు చేస్తే, కంప్యూటర్ ద్వారానే సమాధానాలు అందించనున్నారు. మంత్రులకు శిక్షణనిచ్చేందుకు కంప్యూటర్ శిక్షణ గది, సేవా కేంద్రం, కంప్యూటర్ల నిర్వహణకు కంట్రోల్ రూమ్ ఏర్పాటయ్యాయి. ఈ ఏడాది మొదటి సెషన్ ఇటీవల గవర్నర్ ప్రసంగంతో ప్రారంభమైంది. ముఖ్యమంత్రి రంగసామి గవర్నర్‌కు స్వాగతం పలికారు. అనంతరం 5వ సెషన్ ఫిబ్రవరి 12న అసెంబ్లీ స్పీకర్ ఆర్.సెల్వం అధ్యక్షతన జరిగింది. ఈ సెషన్‌లో అదనపు ఖర్చులకు అనుమతి లభించింది. అనంతరం సమావేశం నిరవధికంగా వాయిదా పడింది.

## 420 హామీలు ఇచ్చినా అమలు చేసింది సున్నా

మొదటి పేజి తరువాయి



బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్రంగా విమర్శించారు. 15 నెలల్లో రూ.1,50,000,00,00,000 అప్పు అంటూ ట్వీట్ చేశారు. రాష్ట్రం ?1.5 లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఆరోపించారు. మహిళలకు నెలకు ?2,500 ఆర్థిక సహాయం, వివాహం చేసుకునే మహిళలకు 10 గ్రాముల బంగారం, యువతులకు ఎలక్ట్రిక్ స్కూటర్లు, ?4,000 పెన్షన్ వంటి కీలక వాగ్దానాలను ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని మండిపడ్డారు. “రేవంత్ రెడ్డి గారు ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు, కానీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ చేతిలో దారుణంగా మోసపోయారు. 420 వాగ్దానాలు ఇచ్చారు... అమలు చేసింది సున్నా. ?1.5 లక్షల కోట్లు ఆవిరయ్యాయి” అంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రజలకు అందాల్సిన డబ్బు ఎక్కడికి పోయిందో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. “ఇంత భారీగా అప్పులు చేసి, ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చకపోవడం సిగ్గుచేటు” అని ఆమె విమర్శించారు.

## పిఠాపురం పవన్ కల్యాణ్ అడ్డా... వర్మ వ్యవహారం టీడీపీ అంతర్గత అంశం

పిఠాపురం: పిఠాపురం టీడీపీ మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎస్ఎన్ వర్మకు ఎమ్మెల్సీ టికెట్ దక్కకపోవడం చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో, జనసేన పీఏసీ చైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్ స్పందించారు. వర్మ గారు చాలా సీనియర్ రాజకీయవేత్త అని వెల్లడించారు. ఆయన కూడా సుదీర్ఘమైన రాజకీయ ప్రయాణం చేశారని, గతంలో ఎన్నో ఇబ్బందులు పడిన విషయం మనందరం చూశామని వివరించారు. అయితే, పదవులు ఎవరికి కేటాయిస్తారనేది ఆయా పార్టీల అధిష్ఠానాలు నిర్ణయం తీసుకుంటాయని నాదెండ్ల స్పష్టం చేశారు. వర్మ విషయం కూడా టీడీపీ అంతర్గత వ్యవహారమని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఆయన పవన్ కల్యాణ్ కు ఎంతో సహకరించారని... ఆయనపై తమకు గౌరవం ఉందని, ఆయనకు సముచిత గౌరవం దక్కాలని కోరుకుంటున్నామని తెలిపారు. పవన్ కల్యాణ్ కూడా... అవకాశం ఉంటే తాను పదవి తీసుకోకుండా ఇతరులకు పదవిని ఇచ్చే వ్యక్తి అని నాదెండ్ల కొనియాడారు. ఇక పెండెం దొరబాబు ఇటీవల జనసేనలో చేరడంపై ఓ మీడియా ప్రతినిధి అడిగిన ప్రశ్నకు నాదెండ్ల ఆసక్తికర సమాధానం ఇచ్చారు. వర్మకు చెక్ పెట్టడానికే దొరబాబును పార్టీలోకి ఆహ్వానించారా? అని ఆ రిపోర్టర్ ప్రశ్నించగా... అలాంటిదేమీ లేదని నాదెండ్ల మనోహర్ బదులిచ్చారు. “దొరబాబు గారు ఎన్నికల ముందే పార్టీలోకి వద్దామని అనుకున్నారు. కానీ కొన్ని కారణాల వల్ల రాలేకపోయారు. ఆయన మా కుటుంబంలో ఒకరిగా ఉండే వ్యక్తి... ఎంతో సౌమ్యుడు.... అటువంటి ఆలోచనలేవీ లేవు... చెక్ పెట్టాల్సినంత అవసరం ఏముంది? ఇది పవన్ కల్యాణ్ గారి నియోజకవర్గం... ఇక్కడ ఎవరికి చెక్ పెడతామండీ? కంప్లీట్ గా పిఠాపురం అనేది పవన్ కల్యాణ్ అడ్డా... ఇక దాని గురించి ఆలోచించాల్సిన అవసరంలేదు” అని నాదెండ్ల వివరించారు.

## కేసీఆర్ అసెంబ్లీకి వస్తున్నారు.. బడ్జెట్‌పై మాట్లాడతారు

మొదటి పేజి తరువాయి

రేవంత్‌ను చూసి తెలంగాణ ప్రజలు జాలి పడాలన్నారు. అలాగే, ఈసారి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు ప్రతిపక్ష నేత కేసీఆర్ హాజరవుతారని తెలిపారు. ఎమ్మెల్సీ కోటాలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి దాసోజు శ్రవణ్ నేడు నామినేషన్ దాఖలు చేశారు. ఈ క్రమంలో నేడు అసెంబ్లీకి కేటీఆర్ వచ్చారు. నామినేషన్ సందర్భంగా కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. శ్రవణ్‌ను 2023లోనే ఎమ్మెల్సీగా కేసీఆర్ నామినేట్ చేశారు. అప్పుడు బీజేపీ ఉద్దేశ్యపూర్వకంగా అడ్డుకుంది. శ్రవణ్ బీఆర్ఎస్‌ను వదిలిపెట్టి వెళ్లి ఉంటే ఇప్పటికే చట్ట సభల్లో అడుగుపెట్టేవాడు. కానీ, బీఆర్ఎస్‌పై నమ్మకంతో పార్టీలోనే ఉన్నాడు. రెండు జాతీయ పార్టీలదీ ఒకటే ధోరణి. రాష్ట్రాలపై పెత్తనం చెలాయిస్తున్నాయి. రేవంత్ రెడ్డి చుట్టూ ఉండే నలుగురు బ్రోకర్లు టీడీఆర్ ల్యాండ్ కొనే పనిలో తిరుగుతున్నారు. టీడీఆర్ అతి పెద్ద కుంభకోణానికి తెరలేపబోతున్నారు. రేవంత్ ఇన్‌సైడ్ ట్రేడింగ్ చేస్తున్నారు. ఎఫ్ఎస్ఐ నిబంధనల ద్వారా శిఖం భూముల ధరలు కృత్రిమంగా పెంచే యోచనలో రేవంత్ ఉన్నారు. తెలంగాణలో రేవంత్ అండ్ టీమ్ ప్రైవేటు దోపిడీ పెరుగుతోంది. ప్రభుత్వ ఆదాయం తగ్గుతోంది. ప్రభుత్వం లేని అప్పులు చూపించి.. ఎక్కువ మిత్తి చూపిస్తున్నారు. కేంద్రంతో మంచి సంబంధం ఉన్న రేవంత్.. తెలంగాణకు ఎన్ని నిధులు తెచ్చాడో చెప్పాలి. 15 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం బీజేపీ ఒక్క పోరాటమైనా చేసిందా?. బీజేపీ హడావుడి సోషల్ మీడియాలో ఎక్కువ.. సొసైటీలో తక్కువ అంటూ సెటైర్లు వేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ బడ్జెట్ అట్టర్ ఫ్లాప్‌గా ఉంది. అందుకే అటెన్షన్ కోసం డైవర్షన్ రాజకీయం చేస్తున్నారు. ఈ-కారు రేసును ముందుకు తెచ్చారు. ప్రపంచ సుందరి పోటీలు పెట్టి సీఎం ఏం సాధిస్తారు?. 200 కోట్లు ఖర్చు పెట్టారు ఏం లాభం వస్తుంది?. ఎవరికి ఉద్యోగాలు వస్తాయి’ అని ప్రశ్నించారు.

## నారా లోకేశ్ చొరవతో మంగళగిరికి రెండు ఎలక్ట్రిక్ బస్సులు

సుదూర ప్రాంతాల నుంచి ఎయిమ్స్ హాస్పిటల్, పానకాల లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి వచ్చే ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్న విషయం మంత్రి లోకేశ్ దృష్టికి వచ్చింది. సీఎస్ఆర్ నిధుల నుంచి బస్సులను సమకూర్చాల్సిందిగా మేఘా ఇంజనీరింగ్ ` ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను మంత్రి లోకేశ్ అభ్యర్థించారు. లోకేశ్ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన MEIL ఫౌండేషన్ రూ.2.4 కోట్ల విలువైన రెండు అత్యాధునిక Olectra 7 మీటర్ల ఎలక్ట్రిక్ బస్సులను అందజేసింది. ఈ బస్సుల్లో ఒకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్, డీజీపీ ఆఫీసు మీదుగా ఎయిమ్స్ కు నడుస్తుంది. మరొకటి మంగళగిరి బస్టాండు నుంచి ఎన్ఆర్ఐ జంక్షన్ మీదుగా పానకాలస్వామి గుడివరకు నడుస్తుంది. ఎయిమ్స్ కు వెళ్లే బస్సు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు... పానకాలస్వామి ఆలయానికి వెళ్లే బస్సు ఉదయం 7 నుంచి రాత్రి 8 గంటల వరకు ప్రయాణీకులకు ఉచితంగా సేవలందిస్తుంది. ప్రతి బస్సు 18 మంది ప్రయాణికుల సామర్థ్యంతో సింగిల్ ఛార్జింగ్ తో 150 కి.మీ. వరకు నడుస్తుంది. ఈ బస్సులు డిజిటల్ ఇన్ స్ట్రుమెంట్ ప్యానెళ్లు, ఎలక్ట్రానిక్ హైడ్రాలిక్ పవర్ స్టీరింగ్ , రియల్-టైమ్ వెహికల్ ట్రాకింగ్ సిస్టమ్స్ , రివర్స్ పార్క్ అసిస్ట్ సిస్టమ్స్ వంటి అత్యాధునిక సౌకర్యాలతో భద్రతా ప్రమాణాలు కలిగి ఉంటాయి. ఈ కార్యక్రమంలో ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ ఛైర్మన్ - మేనేజింగ్ డైరెక్టర్ కే.వి ప్రదీప్, ఎయిమ్స్ డైరక్టర్ శాంతా సింగ్, డిప్యూటీ డైరక్టర్ శశికాంత్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. కోటిరెడ్డి, టీటీడీ బోర్డు మెంబర్ తమ్మిశెట్టి జానకీదేవి, పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏపీలో వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వేచంద్రబాబు కీలక ఆదేశాలు..!

వీటి ఆధారంగా సీఎం చంద్రబాబు అధికారులకు కీలక ఆదేశాలు ఇచ్చారు. రాష్ట్రంలో వర్క్ ఫ్రం హోంను ప్రోత్సహించాలని ప్రభుత్వం భావిస్తోందని సీఎం చంద్రబాబు తెలిపారు. వర్క్ ఫ్రం హోంతో పాటు నైబర్ హుడ్ వర్కింగ్, కో వర్కింగ్ విధానాలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోందన్నారు. ఇంటి నుంచే పని విధానంలో వసతులు, అవకాశాలు కల్పించడం, శిక్షణ అందించడం ద్వారా పెద్ద ఎత్తున అవకాశాలు సృష్టించాలన్నది ప్రభుత్వ లక్ష్యంగా ఉందన్నారు. ఇందులో భాగంగా ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ సిబ్బంది వర్క్ ఫ్రం హోంపై సర్వే నిర్వహిస్తున్నారని, 2.68 కోట్ల మందిని సర్వే చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. ఇందులో ఇప్పటి వరకు 82.06 లక్షల మందిని సర్వే చేశారన్నారు. వీరిలో 1.72 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేస్తున్నట్లు వివరించారు. వర్క్ ఫ్రం హోం విధానంలో పని చేయడానికి తాము సిద్ధంగా ఉన్నా..తమకు తగిన అవకాశాలు లేవని...అటువంటి ఉపాధి కల్పిస్తే తాము కూడా వర్క్ ఫ్రం హోం విధానంలో పనిచేస్తామని 20.43 లక్షల మంది చెప్పినట్లు అధికారులు సీఎంకు తెలిపారు. సర్వే చేసిన వారిలో ఇంటర్ కంటే తక్కువ చదివిన వారు 9.05 లక్షల మంది ఉండగా, డిప్లొమా, ఆపై చదువులు చదివిన వారు 10.73 లక్షల మంది ఉన్నారన్నారు. ఆయా గ్రామాల్లో వర్క్ ఫ్రం హోం సెంటర్లు, పని స్టేషన్ సెంటర్‌ల ఏర్పాటుకు ఉన్న భవనాలపైనా సర్వే నిర్వహిస్తున్నారు. విద్యార్హతలు ఉండి, పని చేసే సామర్థ్యం ఉన్నవారికి ట్రైనింగ్ ఇవ్వడం ద్వారా ఇంటి వద్ద నుంచి పనిచేసే అవకాశాలు కల్పించేందుకు ఆయా సంస్థలతో మాట్లాడాలని సీఎం అధికారులకు సూచించారు.

## ఎల్ఆర్ఎస్ పై రియల్టర్లు, డాక్యుమెంట్ రైటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



శుభోదయం న్యూస్ /పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి 10 :గడువు లోగా ఎల్ఆర్ఎస్ రుసుం చెల్లించి ప్రభుత్వం అందించే 25 శాతం రాయితీ ప్రజలు పోందాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ పై లేఔట్ డెవలపర్లు, రియల్టర్లు, డాక్యుమెంట్ రైటర్లకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ లే ఔట్ క్రమబద్ధీకరణ 2020 పథకం పై తెలంగాణ ప్రభుత్వం గత నెలలో సవరణ జీఓ 28 తీసుకుని వచ్చిందని, ఎల్ఆర్ఎస్ కోసం పూర్తి ఫీజు తో పాటు ఓపెన్ స్పెస్ చార్జి లను మార్చి 31 లోపు చెల్లిస్తే 25 శాతం రీబెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా పరిధిలో 16 వేల స్థలాల క్రమబద్ధీకరణ కోసం సంబంధిత ఓనర్లకు ఫీజు వివరాలు తెలియ జేశామని, ఇప్పటి వరకు 400 మంది మాత్రమే స్పందించడం జరిగిందని, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు చర్యలు చేపట్టామని అన్నారు. పెద్దపల్లిలో 200 చదరపు గజాల స్థలం క్రమ బద్ధీకరణ ప్రస్తుతం చేసుకుంటే చెల్లించాల్సిన ఫీజులో దాదాపు రెండు లక్షల వరకు ఆధా చేయవచ్చని, అదే 500 చదరపు గజాల స్థలంలో 3 నుంచి 4 లక్షల వరకు అవుతుందని తెలిపారు. ఈ అంశాలను లేఔట్ డెవలపర్లు, రియల్టర్లకు స్పష్టంగా వివరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఎల్ఆర్ఎస్ పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ వద్ద నివృత్తి చేయడం జరుగుతుందని, ప్రభుత్వం నిర్దేశించిన రుసుం చెల్లించిన తర్వాత 24 గంటలలో క్రమబద్ధీకరణ మంజూరు పత్రాలు జారీ చేస్తున్నామని అన్నారు.ఆగస్టు 26, 2020 వరకు 10% ప్లాట్లు విక్రయించిన లే ఔ?

## పాలకుర్తి మండలం కుక్కల గూడూరు లో ఎంఎస్ మల్లారెడ్డి ఎనర్జీ స్టేషన్ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవం చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్) పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కుక్కల గూడూర్ దగ్గర కొత్తగా ఎంఎస్ మల్లారెడ్డి ఎనర్జీ స్టేషన్ పెట్రోల్ బంక్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి రెబెన్ కట్ చేసి ప్రారంభించిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అనంతరం ఎంఎస్ మల్లారెడ్డి ఎనర్జీ స్టేషన్ పెట్రోల్ బంక్ యజమానికి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ కార్పొరేటర్లు, తదితరులు ఉన్నారు.

## బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం

### ముఖ్య అతిథిగా హాజరై, ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి, నూతన కమిటీ సభ్యులను సన్మానించిన కాట దంపతులు, నిర్మల జగ్గారెడ్డి



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): బొంతపల్లి గ్రామంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం గ్రామస్థులకు భక్తి, శ్రద్ధా కేంద్రంగా ఉంది. ఆలయ అభివృద్ధి కోసం నూతన దేవాలయ కమిటీ ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించింది.ఈ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ తన సతీమణి సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధాశ్రీనివాస్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆలయంలో ప్రత్యేక పూజ నిర్వహించి స్వామివారి ఆశీస్సులు పొందారు.అనంతరం నూతన కమిటీ సభ్యులను అభినందిస్తూ, ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని, భక్తుల సేవలో అంకితభావంతో పని చేయాలని సూచించారు.ఈ




సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కమిటీ సభ్యులు చైర్మన్ మద్ది ప్రతాపరెడ్డి డైరెక్టర్స్ యాదగిరి గౌడ్వీరస్వామి పోతురాజు ఆశ గడ్డం జంగారెడ్డి ఎం. శ్రీనివాస్ గౌడ్భజరంగ్ సింగ్ పొన్నబోయిన రాజుపూజారి కృష్ణ ఎం. వీర మల్లేష్జి. కోటేశ్వర్ గౌడ్బి. భాస్కర్ గౌడ్యు. అశోక్ గౌడ్ ప్రధాన అర్చకులు ఎం. శివలింగాలుకాట శ్రీనివాస్ గౌడ్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారిని ఘనంగా సన్మానించారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అలాగే, భక్తుల సౌకర్యార్థం ఆలయంలో వసతి, నీటి సదుపాయాలు, ఇతర అభివృద్ధి పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కమిటీకి సూచించారు. భక్తుల విశ్వాసానికి అర్హమైన విధంగా ఆలయ నిర్వహణ జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చైర్మెన్ నిర్మల జగ్గారెడ్డి గారు, మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్ర స్వామి దేవస్థాన చైర్మన్ గా ప్రతాప్ రెడ్డి



గుమ్మడిదల మున్సిపల్ లో బొంతపల్లి భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయ నూతన కమిటీ చైర్మన్ గా మద్ది ప్రతాప్ రెడ్డి ఎన్నుకొని ప్రమాణ స్వీకారం మహోత్సవం నిర్వహించారు ముఖ్య అతిథులుగా టీజీ



ఐఐసీ చైర్మన్ నిర్మల జగ్గారెడ్డి, నీలం మధు ముదిరాజ్, కాట సుధా శ్రీనివాస్ గౌడ్ పాల్గొని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పీసీసీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సురభి నాగేందర్ గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ, మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, నాయకులు చంద్ర రెడ్డి, తిరుమలవాస్, గారెల మల్లేష్, తుడుం శ్రీనివాస్, బిక్షపతి రెడ్డి, ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, వీరేష్, నాగరాజ్, సుంకరబోయిన మహేష్, బిక్షపతి, తదితరులు పాల్గొన్నారు.

## చూడచక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర దేవాలయం

### నూతన కమిటీ ఆలయ అభివృద్ధికి కృషి చేయండి : నీలం మధు ముదిరాజ్..



గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): తనను నమ్ముకున్న భక్తులకు ఆపదలో ఆదుకునే దేవుడు బొంతపల్లి వీరభద్ర స్వామి అని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. సోమవారం పటాన్చెరు నియోజకవర్గం గుమ్మడిదల మండలం బొంతపల్లి శ్రీ వీరభద్ర స్వామి నూతన ఆలయ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవానికి టీజిఐఐసి చైర్మన్,సంగారెడ్డి డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి,ఇంచార్జ్ కాట శ్రీనివాస్ గౌడ్ గార్లతో కలిసి హాజరయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడిగా ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లాలో చూడ చక్కని ఆధ్యాత్మిక క్షేత్రం బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అన్నారు. ఇక్కడ భక్తులు ఏదైనా



కోరికలు కోరుకుంటే స్వామి వారి అనుగ్రహంతో వెంటనే వారి కోరికలు ఫలిస్తాయని ప్రజలు నమ్ముతారని తెలిపారు. అంతటి మహత్తు గల దేవాలయ కమిటీ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరిస్తున్న ప్రతాప్ రెడ్డి తో పాటు ఆలయ కమిటీ సభ్యులు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలని సూచించారు. దేవాలయ కమిటీకి తన మద్దతు ఎల్లవేళలా ఉంటుందని అందరం కలిసికట్టుగా పనిచేస్తూ దేవాలయ అభివృద్ధిలో పాలుపంచుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలోమహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు కాట సుధారాణి, పిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు, వడ్డే కృష్ణ,మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్,నాయకులు చంద్రారెడ్డి , తిరుమలవాస్,గారెల మల్లేష్, తుడుమ్ శ్రీనివాస్,భిక్షపతి రెడ్డి,అలెటి శ్రీనివాస్,నర్సింలు, వీరేష్, నాగరాజు, సుంకరబోయిన మహేష్,భిక్షపతి,గుడి డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు

## అంగరంగ వైభవంగా మోరుమూర్ మల్లన్న కళ్యాణ మహోత్సవం



శుభోదయం న్యూస్ / పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మర్చి10:పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం మోరుమూరు గ్రామంలోని శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో జాతరను ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు శ్రీ మేడలమ్మ దేవి కేతమ్మ సహితదేవి దేవతలను మల్లికార్జున స్వామి కళ్యాణ మంటపంలో కళ్యాణోత్సవం జరిస్తారు ఒగ్గు కళాకారులతో పంచ రంగుల తోరణాలతో పెద్ద పట్నం వేసి కళ్యాణం జరిపి ఒగ్గు కళాకారుల బృందంచే ఒగ్గు కథలను చెప్పిస్తారు మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవమునకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల నుండి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి దేవతలను దర్శించుకున్నారు ఆలయ కమిటీ చైర్మన్ గోపు ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ గత 60 సంవత్సరంల నుండి జరుగుతున్న ఈ మల్లన్న జాతరకు అధిక సంఖ్యలో భక్తులు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు అలాగే భక్తులకు ఎలాంటి అసౌకర్యం జరగకుండా వాటర్ సప్లై అన్న ప్రసాదాలు అందించడం జరుగుతుంది. ప్రతి ఏటా భక్తుల రద్దీ పెరుగుతూనే ఉందని మల్లన్న స్వామి దేవుడు ఈ ప్రాంత ప్రజలను సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో పంట పొలాలతో నిండుగా ఉండేలా ఆశీర్వదించాలని కోరుతున్నామని చెప్పారు నిన్నటి రోజున ప్రారంభమైన మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం మూడు రోజులపాటు జరుగుతుందని అన్నారు .

## ఆదివాసీల అభివృద్ధి కోసమే నిరంతరం నా పోరాటం - ఎమ్మెల్యే చిర్రి



శుభోదయం న్యూస్, పోలవరం ప్రతినిధి : ఏలూరు జిల్లా కన్నపురం ఐటీడీఏ కార్యాలయంలో జేఏసీ ఆదివాసీ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మన్ మోడియం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివాసీ నాయకులు ఐటీడీఏ పీవో రాములు నాయక్‌ను కలిసి ఆదివాసీలకు జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని, ముఖ్యంగా రెండు ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని ఐటిడిఏ ను ముట్టడించిన జే ఏ సీ ఆదివాసీ నాయకులు . ఈ విషయం




తెలుసుకున్న పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు అక్కడికి చేరుకుని ఆదివాసీ నాయకులతో మాట్లాడి, వారి సమస్యలను శ్రద్ధగా పరిశీలించామని, రెండు రోజుల్లో పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు.శాసనసభ్యులు మాట్లాడుతూ, ఆదివాసీల హక్కులకు తనంతట తాను ముందుకు వచ్చి పోరాడతానని, వారికి అన్యాయం జరుగకుండా చూస్తానని స్పష్టం చేశారు. ఆదివాసీ సంక్షేమం, అభివృద్ధికి ఐటీడీఏ అధికారులతో కలిసి సమగ్ర కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఆదివాసీల సమస్యలపై ఇచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని, ఐటీడీఏ అభివృద్ధి కోసం కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలుకు 200 కోట్లు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి



పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : పరకాల పట్టణంలో 200 కోట్లు మంజూరు చేసిన సందర్భంగా తెలంగాణ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి కృతజ్ఞతగా పరకాల పట్టణంలో పాలాభిషేకం చేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్



శ్రీ సోదా రామకృష్ణ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్మపట్టణ మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ కౌన్సిలర్ ఏడో వార్డు పరకాల నల్లిల జ్యోతి అనిల్ కుమార్ నూతన గృహప్రవేశం

పరకాల నియోజకవర్గం (శుభోదయం న్యూస్) : 7వ వార్డు మాజీ కౌన్సిలర్ నూతన గృహప్రవేశం వారి కుమారులకు పంచ కట్టుట కార్యక్రమంలో పాల్గొని కుమారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, వాల్మీకి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రాజేష్ వాల్మీకి, పరకాల కుంకుమేశ్వర ఆలయ చైర్మన్ కొలుగూరి రాజేశ్వర్రావు, సమన్వయ కమిటీ సభ్యులు, కౌన్సిలర్, బండి సదానందం గౌడ్, పసుల రమేష్, ఏకు రాజు, బండారి దేవేందర్, తోట రవన్న, మునిగంటి విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## రంయ్యాల శ్రీధరాచార్యుల కు భారత్ కళా గౌరవ్ పురస్కార్ 2025 అవార్డు



వరంగల్, శుభోదయం న్యూస్: వరంగల్ జిల్లా లోని పోచమ్మ మైదానం ఎల్ బి నగర్ లో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల మాసూమ్ అలీ లో తెలుగు ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న డాక్టర్ రంయ్యాల శ్రీధరాచార్యుల ను టెలివి 9 చేతన బ్రాడ్ కాస్టింగ్ నెట్ వర్క్ ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యాన ఛత్రపతి శివాజి మహరాజ్సి ఎస్ ఎమ్ 9 టివి పదిహేనవ వార్షికోత్సవం పురస్కరించుకొని బిర్ల ప్లానిటోరియం లోని భాస్కర్ ఆడిటోరియం హాల్ లో జరిగిన కార్య క్రమం లో విద్యా,సాంస్కృతిక, క్రీడా,సామాజిక రంగాల్లో అందించిన సేవలకు గాను భారత్ కళా గౌరవ్ పురస్కార్ అవార్డు తో సత్కరించింది. గౌరవ ఏమ్ ఎల్ సి బుగ్గారపు దయానంద్ ముఖ్య అతిధిగా పాల్గొన్న ఈ కార్య క్రమం లో టెలివి 9 చేతనబ్రాడ్ కాస్టింగ్ నెట్ వర్క్ ప్రైవేటు ఓనర్ సి ఇ ఒ మరియు చీఫ్ ఎడిటర్ సత్యనారాయణ జాదవ్,ఓనర్ మరియు ఎమ్ డి శ్రీమతి ప్రియాంక జాదవ్,భజరంగ్ దళ్ అధ్యక్షులు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్న ఈ కార్య క్రమం లోదేశ వ్యాప్తంగా వివిధ రంగాల లో సమాజానికి విశేష సేవలందిస్తున్న దాదాపు ముప్పై మందికి అవార్డులు అందించి సత్కరించింది.ఇదే కార్య క్రమం లో ఛత్ర పతి శివాజీ మహారాజ ఎస్ ఎమ్ 9టి వి ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళ దినోత్సవం ఐదవ వార్షికోత్సవం సందర్భంగా జాతీయ వ్యాప్తంగా వివిధ రంగాల లో సేవలందిస్తున్న మహిళలకు అవార్డులు అందించి సత్కరించింది.

## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శ



అనంతగిరి, (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని గొండ్రియల గ్రామం చెందిన చిర్ర లింగయ్య అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి నా అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల రెడ్డి ఉపాధ్యక్షులు అఫ్జల్ సీనియర్ నాయకులు పందిరి వీరయ్య గారు సింగల్ విండో చైర్మన్ నెలకుర్తి హనుమంతరావు ఉషారాణి మాజీ ఎంపీటీసీ హరీష్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు మన్నె వెంకటేశ్వర్లు ఇటీవల కంటి శస్త్రచికిత్స చేయించుకున్న విశ్రాంతి తీసుకుంటున్నారు వారిని పరామర్శించిన అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల రెడ్డి.

## శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి
## 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండి ఫిరోజ్



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్): నంద్యాల స్థానిక పాండురంగాపురం గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సమేత పాండురంగ స్వామి 32వ వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని అక్కడ నిర్వహించిన ప్రత్యేక గరుడ సేవా కార్యక్రమంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్.ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ గుడిలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ఆ రుక్మిణి సమేత పాండురంగ స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలని నంద్యాల అభివృద్ధి చెందాలని కోరారు అనంతరం ఫిరోజ్ ని నిర్వాహకులు శాలువాతో సన్మానించారు.అనంతరం భోజన కార్యక్రమంలో ఫిరోజ్ పాల్గొని భక్తాదులకు భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో పాండురంగాపురం పంచాయతీ ఇన్చార్జి గుదిబండ ఆదిరెడ్డి, కాచిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి,మారుతి ప్రసాద్, గుది బండ సతీష్ రెడ్డి, జయేశ్వర్ రెడ్డి, బసి రెడ్డి, టి.బసి రెడ్డి, అంజి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం
## 2.0 పోస్టర్ ను ఆవిష్కరించిన కలెక్టర్ మరియు జెసిలు



నంద్యాల మండల రిపోర్టర్ మోహన్ (శుభోదయం న్యూస్ ): సారా నిర్మూలనకు ప్రభుత్వం నవోదయం 2.0 పేరుతో ఒక కార్యక్రమాన్ని ప్రారంభించిందని, నంద్యాల జిల్లాను సారా రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అన్నారు. సారా నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ రవికుమార్, ఎక్సైజ్ సీఐ కృష్ణమూర్తి,డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలో నాటు సారాను అరికట్టేందుకు సంబంధిత అధికారులందరూ సమన్వయం చేసుకొని ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. జిల్లాలో 19 గ్రామాల్లో నాటు సారా తయారీ కేంద్రాలను గుర్తించారని ఈ ప్రాంతాల నుండి అక్రమ రవాణా నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. మరో 129 గ్రామాల్లో నాటు సారా విక్రయ కేంద్రాలు ఉన్నాయని వీటన్నింటినీ నిర్మూలించే బాధ్యత రెవెన్యూ, పోలీస్, అటవీ, ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయి శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. సారా తయారు చేసే వ్యక్తులు కచ్చితంగా పునరావాసం కల్పించాలని కోరుతారని ఇందుకు సంబంధించి డిఆర్డిఏ, డ్వామా అధికారులు పునరావాస కల్పనకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సారా తయారు చేసే వ్యక్తుల జీవన ప్రమాణాలకు, స్వయం ఉపాధికి జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సూపరిటెండెంట్ రవికుమార్ మాట్లాడుతూ నాటు సారా తయారీ చేసే వ్యక్తులు, తరలించే వారు, విక్రయించే వారిని గుర్తించి వివరాలు సేకరించేందుకు గ్రామ, మండల స్థాయిలో రెవెన్యూ, పోలీసు, రెవెన్యూ అటవీ ఎక్సైజ్ అధికారులతో పాటు సర్పంచులు, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థలను భాగస్వామ్యం చేసి గ్రామ, మండల, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసామన్నారు. ఈ కమిటీల ద్వారా సారా వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, బెల్లం సరఫరా చేసే వ్యాపారులకు అవగాహన కల్పిస్తామన్నారు. ఇప్పటివరకు గుర్తించిన వారిపై బైండోవర్ నమోదు చేసినట్లు తెలిపారు.

## నిర్మాణంలోని రైల్వే ఓవర్ బ్రిడ్జిపై నుంచి దూసుకెళ్లి వ్యక్తి మృతి



రెంటచింతల, మండల రిపోర్టర్ – శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : ఏ క్షణాన ఏం జరుగుతుందో.. ఎటు నుంచి మృత్యువు ముంచుకొస్తుందో ఎవరికీ తెలియదు. అనుకోని రీతిలో దారుణాలు జరుగుతుంటాయి. నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జిపై ఇద్దరు వ్యక్తులు మోటార్ బైక్ తో వెడుతూ ప్రమాదానికి గురై ఓ వ్యక్తి మృతి చెందగా,మరొకరు తీవ్రంగా గాయపడిన సంఘటన సోమవారం తెల్లవారుజామున మండల పరిధిలోని పాల్వాయి గేట్ లోని రైల్వే క్రాసింగ్ వద్ద చోటుచేసుకుంది. గోలి గ్రామానికి చెందిన మాచవరపు నాగేశ్వరరావు (36) బాలగాని ఆంజనేయులు ఇద్దరూ ఆదివారం ముటుకూరు తిరునాళ్లకు వెళ్లి మోటార్ బైక్ పై రాత్రి సమయంలో స్వగ్రామానికి బయలుదేరారు. పాల్వాయి రైల్వే క్రాసింగ్ వద్ద నిర్మాణంలోని రైల్వే బ్రిడ్జి పైకి



వాహనంతో దూసుకు వెళ్లిన వారు బ్రిడ్జిపై నుంచి జారిపడ్డారు. నిర్మాణంలోని రైల్వే బ్రిడ్జికి ఇంకా గిడ్డర్లు ఏర్పాటు పనులు జరుగుతున్న క్రమంలో కాంట్రాక్టర్ ఎటువంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం వహించాడు. ప్రమాద సూచిక బోర్డు లేకపోవడంతో పొంచి ఉన్న ప్రమాదాన్ని గమనించకుండా బ్రిడ్జి పైకి వారు వాహనంతో దూసుకెల్లడంతో ప్రమాదానికి గురయ్యారు. ప్రమాదంలో నాగేశ్వరరావు మృతిచెందగా, తీవ్రంగా గాయపడిన ఆంజనేయులును గుంటూరు ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు. అలాగే మిట్టగుడిపాడు కూడలి ప్రాంతంలోని జాతీయ రహదారి పైన ఎటువంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకపోవడం కూడా కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణిని తెలియపరుస్తోంది. ప్రమాద ఘటనపై రెంటచింతల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యువత పోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి
## పోస్టర్ ఆవిష్కరణ చేసిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మరియు వైసీపీ నాయకులు



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయంన్యూస్): కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిపెస్టోలో చెప్పిన విధంగా విద్యార్థులకు పీజు రీయింబర్స్మెంట్, వసతి దీవెన, విద్యాదీవెన కింద ఇవ్వాల్సిన బకాయిలు, నిరుద్యోగ యువతకు రూ. 3,000 భృతి చెల్లించాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలు ఉపసంహరించుకోవాలని నిరసన గళం తెలుపడానికి,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ఆదేశాల మేరకు వైయస్ఆర్ సీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ప్రభుత్వం సర్కార్ పై నిరసన గళం తెలుపడానికి ఈ నెల 12 వ తేదీన తలపెట్టిన "యువత పోరు" అనే కార్యక్రమం కనిగిరి పార్టీ కార్యాలయంలో ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గారు నాయకులతో కలిసి పోస్టర్ విడుదల చేశారు.ఈ నెల 12 తేదీన ఒంగోలులో విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులతో



కలిసి ర్యాలీగా వెళ్లి కలెక్టర్ గారికి వినతి పత్రం సమర్పించనున్నారు.అందుకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, విద్యార్థులు, తల్లిదండ్రులు, నిరుద్యోగులు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండలం అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఓకే రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మహిళా నాయకులు కౌన్సిల్లర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్ రెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ రసూల్, జిల్లా %ఖజ% అధ్యక్షులు మితికాల గురవయ్య, నియోజకవర్గం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణా రెడ్డి,పోలక సిద్ధారెడ్డి, షేక్ గయాజ్, కస్తాల బాలాజీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి, సానికొమ్మ మధుసూదన్ రెడ్డి,తూము కృష్ణారెడ్డి,బత్తుల దేవరాజు,కౌన్సిలర్లు దాసరి మురళి,పులి శ్రీనివాసుల రెడ్డి,యర్రబల్లి దేవరాజు,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సర్పంచ్ తాతపూడి బాబు, సర్పంచ్ బాబు,ఆవుల భాస్కర్ రెడ్డి,శీలం సుదర్శన్,మూలే గోపాల్ రెడ్డి,మేకల బాలు,పిసిపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ అత్యాల ఇసాక్,శ్యామల సాంబిరెడ్డి,గంజి రవీంద్రారెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి,ఏరువా వెంకటరెడ్డి,ఇండ్ల శ్రీకాంత్,మల్లెల వెలుగొండయ్య,బొబ్బా రామరావుపరుచూరి రమేష్, బొబ్బా శివరాం,సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,నారాయణ రెడ్డి, కొండారెడ్డి,వెంగాళరావు గుప్తా,వెంకటేశ్వర రెడ్డి,బలసాని యోహెూశివ, భాస్కర్,ఈర్ల శ్రీను,మితికాల వెంకట్,కంటూ కేశవ, మోటు మహిళా నాయకులు భారతి, సుస్మిత,షకీలా తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి వైసీపీ యువ నాయకుడు
## మూలే గోపాల్ రెడ్డి ఘనంగా జన్మదిన వేడుకలు



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సోమవారం కనిగిరి మండలం వాగుపల్లి గ్రామానికి చెందిన వైసీపీ యువ నాయకుడు మూలే గోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మరియు వైసీపీ నాయకులుపుట్టినరోజు వేడుకలలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండలం అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఓకే రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మహిళా నాయకులు కౌన్సిల్లర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్ రెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ రసూల్, జిల్లా %ఖజ% అధ్యక్షులు మితికాల గురవయ్య, నియోజకవర్గం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణా రెడ్డి,పోలక సిద్ధారెడ్డి, షేక్ గయాజ్, కస్తాల బాలాజీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి, సానికొమ్మ మధుసూదన్ రెడ్డి,తూము కృష్ణారెడ్డి,బత్తుల దేవరాజు,కౌన్సిలర్లు దాసరి మురళి,పులి శ్రీనివాసుల రెడ్డి,యర్రబల్లి దేవరాజు,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సర్పంచ్ తాతపూడి బాబు,



సర్పంచ్ బాబు,ఆవుల భాస్కర్ రెడ్డి,శీలం సుదర్శన్,మూలే గోపాల్ రెడ్డి,మేకల బాలు,పిసిపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ అత్యాల ఇసాక్,శ్యామల సాంబిరెడ్డి,గంజి రవీంద్రారెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి,ఏరువా వెంకటరెడ్డి,ఇండ్ల శ్రీకాంత్,మల్లెల వెలుగొండయ్య,బొబ్బా రామరావుపరుచూరి రమేష్, బొబ్బా శివరాం,సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,నారాయణ రెడ్డి, కొండారెడ్డి,వెంగాళరావు గుప్తా,వెంకటేశ్వర రెడ్డి,బలసాని యోహెూశివ, భాస్కర్,ఈర్ల శ్రీను,మితికాల వెంకట్,కంటూ కేశవ, మోటు మహిళా నాయకులు భారతి, సుస్మిత,షకీలా తదితరులు పాల్గొని మూలే గోపాల్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు..

## ప్రభుత్వ ఆసుపత్రిలో సిజేరియన్ సేవలు ప్రారంభం
## వైద్యులను అభినందించిన ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి



కనిగిరి, రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి ప్రభుత్వాసుపత్రిలో పది సంవత్సరాల విరామం తర్వాత సిజేరియన్ ప్రసవ సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. తాజాగా ఆధునీకరించిన ఆపరేషన్ థియేటర్లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా నిర్వహించడం గర్వకారణంగా మారింది.ఎమ్మెల్యే అయినప్పటి నుంచి ప్రభుత్వ ఆసుపత్రి సౌకర్యాలను మెరుగుపర్చేందుకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి నిరంతరం కృషి చేశారు.సీఎం చంద్రబాబు, మంత్రి సత్యకుమార్ యాదవ్, కలెక్టర్ తమీమ్ అన్సారీయ సలహాతో ఈ సిహెచ్ సి లో కంగారు మదర్ కేర్ విధానాన్ని తీసుకొచ్చారు.ఉగ్రనరసింహారెడ్డి పట్టుదలతో ఆసుపత్రికి నూతన పరికరాలు, సౌకర్యాలు దాతల సహకారం వల్లే ఈ సేవలు పునరుద్ధరించగలిగారు.ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఆపరేషన్ థియేటర్ ఏర్పాటుకావడంతో ఇకపై సిజేరియన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి.గత 10 ఏళ్లుగా సిజేరియన్ ప్రసవం కోసం ప్రైవేట్ హాస్పిటల్ ఎంతో ఖర్చుతో వైద్య సేవలు పొందాల్సిన పరిస్థితి ఉండేది. ఇంకొందరు సిజేరియన్ ప్రసవం కోసం దూర ప్రాంతాలకు ప్రయాణం చేయాల్సిన అవసరం ఉడేది.అయితే ఇక్కడ అన్ని ఏర్పాట్లు చేసి హాస్పిటల్ అధినీకరణ చేసి సిజేరియన్ ఉచితంగా చేయడంతో వారికి వైద్య ఖర్చులు, ప్రయాణ ఖర్చులు మిగిలాయి.ఇప్పుడు ప్రభుత్వాస్పత్రిలో సిజేరియన్ సేవలు అందుబాటులోకి తీసుకు రావడం పట్ల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.ఈ సేవలు ప్రజలకు అందుబాటులోకి తెచ్చిన ఎమ్మెల్యే గారికి మరియు వైద్యులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.హాస్పిటల్ లో సిజేరియన్ ప్రసవం విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులను ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి అభినందించారు.కనిగిరి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి తెలిపారు.

## సావిత్రిబాయి పూలే కు
## ఘనంగా నివాళులర్పించిన ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): సావిత్రిబాయి పూలే 128 వ వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ స్థానిక వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, మహిళల విద్య కోసం ఆమెఎంతగానో శ్రమించిందని పేర్కొన్నారు. బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి, వారి చదువు, మెరుగైన జీవితాన్ని అందించేందుకు పూలే దంపతులు ఎంతో కృషి చేశారన్నారు..ఈ నేపథ్యంలో ఇంచార్జి దద్దాల నారాయణ మాట్లాడుతూ తన జీవితాన్ని మహిళలకు విద్య అందించడం కోసం, మహిళా సాధికారత కోసం అంకితం చేసిన తొలి భారత మహిళా ఉపాధ్యాయురాలు, గొప్ప మహిళా సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రి బాయి పూలే అని వ్యాఖ్యానించారు.నేడు సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా ఆ మహనీయురాలి స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ ఘన నివాళి అర్పిస్తున్నానని ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్సార్సీపీ జిల్లా ఉపాధ్యక్షులు జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, కనిగిరి మండలం అధ్యక్షులు జడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి,మండల అధ్యక్షులు గోపవరపు బొర్రారెడ్డి, యక్కంటి శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ ఓకే రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు భువనగిరి వెంకటయ్య, పామూరు మండలం సీనియర్ నాయకులు కల్లూరి రామిరెడ్డి, మహిళా నాయకులు కౌన్సిల్లర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి,రాష్ట్ర రైతు విభాగం సెక్రటరీ సూరసాని మోహన్ రెడ్డి,గట్లా విజయభాస్కర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి మాణిక్యాలరావు, జిల్లా వాలంటీర్ విభాగం అధ్యక్షులు డాక్టర్ రసూల్, జిల్లా టీయూసీ అధ్యక్షులు మితికాల గురవయ్య, నియోజకవర్గం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి,సిరుప గోవర్ధన్ రెడ్డి,డాక్టర్ ఆవుల కృష్ణా రెడ్డి,పోలక సిద్ధారెడ్డి, షేక్ గయాజ్, కస్తాల బాలాజీ, దాదిరెడ్డి మాలకొండారెడ్డి,సంగటి మహేంద్ర రెడ్డి, సానికొమ్మ మధుసూదన్ రెడ్డి,తూము కృష్ణారెడ్డి,బత్తుల దేవరాజు,కౌన్సిలర్లు దాసరి మురళి,పులి శ్రీనివాసుల రెడ్డి,యర్రబల్లి దేవరాజు,సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి,సర్పంచ్ తాతపూడి బాబు, సర్పంచ్ బాబు,ఆవుల భాస్కర్ రెడ్డి,శీలం సుదర్శన్,మూలే గోపాల్ రెడ్డి,మేకల బాలు,పిసిపల్లి మండలం సోషల్ మీడియా కన్వీనర్ అత్యాల ఇసాక్,శ్యామల సాంబిరెడ్డి,గంజి రవీంద్రారెడ్డి, మడతల వెంకటేశ్వర రెడ్డి, ముల్లంగి శ్రీహరిరెడ్డి,ఏరువా వెంకటరెడ్డి,ఇండ్ల శ్రీకాంత్,మల్లెల వెలుగొండయ్య,బొబ్బా రామరావుపరుచూరి రమేష్, బొబ్బా శివరాం,సానికొమ్ము వెంకటేశ్వరరెడ్డి,నారాయణ రెడ్డి, కొండారెడ్డి,వెంగాళరావు గుప్తా,వెంకటేశ్వర రెడ్డి,బలసాని యోహెూశివ, భాస్కర్,ఈర్ల శ్రీను,మితికాల వెంకట్,కంటూ కేశవ, మోటు మహిళా నాయకులు భారతి, సుస్మిత,షకీలా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ పెద్దింట్లమ్మ
## అమ్మవారికి బోనాలు సమర్పించిన ముంగర రమాదేవి



ఏలూరు జిల్లాప్రతినిధి చిట్టిబాబు (శుభోదయం న్యూస్) : శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించిన ముంగర రమాదేవి. అమ్మవారికి వందలాదిమంది మహిళలతో కలిసి వచ్చి కుటుంబ సమేతంగా బాణాలు సమర్పించిన కొల్లేరు సంక్షేమ సమితి చైర్ పర్సన్ ముంగర రమాదేవి. అమలకే అమ్మగా కొల్లేరు లంక గ్రామాల్లో ప్రజలందరూ సుఖసంతోషాలతో పాడిపంటలతో కుటుంబ సభ్యులతో ఆనందంగా ప్రకృతి వైపరీత్యాలు లేకుండా అతివృష్టి అనావృష్టి కలుగకుండా అందరినీ చల్లగా చూడాలని పైడిచింతపాడు గ్రామానికి చెందిన టిడిపి దెందులూరు నియోజకవర్గం మహిళా నాయకురాలు. కొల్లేటి వారి బలే ఆడపరచు



ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర రమాదేవి అన్నారు. సోమవారం ఉదయం కొల్లేరు లోని శ్రీ పెద్దింట్లమ్మ అమ్మవారి భారీ ఎత్తున భక్తుల ఆడపడుచులతో వందలాదిమంది శిరస్సుపై బోనాలు ఎత్తుకొని ఉంగర రమాదేవి వాయిద్యాలతో బ్యాండ్ బ్యాండ్ సన్నాయిలతో ఎంతో భక్తిశ్రద్ధలతో అమ్మలకే అమ్మాయిన శ్రీ పెద్దింట్లమ్మ ఉత్సవాల సందర్భంగా సోమవారం అమ్మవారిని దర్శించారు. ప్రజా సంక్షేమ చైర్ పర్సన్ ముంగర రమాదేవి తన తండ్రి బలే మహారాజు బంగర రమాదేవి కుటుంబ సమేతంగా కుటుంబ సభ్యుల పిల్లలతో కలిసి పెద్దింట్లమ్మ అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి గర్భగుడిలో బోనాలు సమర్పించారు. కొల్లేరు గ్రామాలలో ప్రజలందరూ చల్లగా ఉండాలని అమ్మవారిని దర్శించుకుని అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఉంగర రమాదేవి కోరారు.. అనంతరం టిడిపి మహిళా నాయకురాలు ప్రజా సంక్షేమ సమితి చైర్పర్సన్ ముంగర రమాదేవి భక్తులకు పులిహోర నైవేద్యాన్ని అందించారు..

## బిలకూట క్షేత్రంలో స్వామివారికి తిరుమంజన సేవ



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలు మండలం కొండబిట్రగుంటలో జరుగుతున్న శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి పంచహ్నినిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం స్వామివారికివేద పండితులమంత్రోచ్ఛరణలమధ్య"తిరుమంజనం" కార్యక్రమాన్ని శాస్త్రృత్తంగానిర్వహించడంజరిగింది.కార్యక్రమానికినర్రాభాస్కర్, ఏల్చూరువెంకటసుబ్బారావు,పేటేటిశ్రీనివాసులు కుటుంబసభ్యులు



ఉభయకర్తలుగావ్యవహరించారు.అనంతరం సాయంత్రంనాలుగుగంటలకుపూలంగిసేవ,ఎనిమిదిగంటలకు ధ్వజారోహణం,కొడిముద్దలురాత్రికి శేషవాహనసేవలను ఉభయకర్తల సమక్షంలోనిర్వహించామని,మంగళవారంస్వామివారికి హనుమంత సేవకార్యక్రమంనిర్వహించడంజరుగుతుందని ఆలయఈవో రాధాకృష్ణతెలిపారు.

## వైభవంగా శ్రీ లక్ష్మి నరశింహస్వామి వార్షికోత్సవం వేడుకలు



కనిగిరి రిపోర్టర్, జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):స్థానిక కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయం ద్వితీయ వార్షికోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా సోమవారం స్వామి వారి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం వైభవంగా నిర్వహించారు. అనంతరం హెూమాలు జరిగాయి. అనంతరం నరశింహ స్వామి వారి కళ్యాణం కన్నుల పండువగా జరిగింది. స్వామి వారికి పల్లకి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .కార్యక్రమంలో దేవాలయం ఛైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి. మాజీ మంత్రి వర్యులు ముక్కు కాశి రెడ్డి. దేవాలయం కార్యదర్శి కొప్పరపు కోట వెంకట సత్యనారాయణ. కోశాధికారి ఉప్పాల నరశింహరావు, దేవకి సుబ్రహ్మణ్యం ,కొలిపర్తి మారుతి,వాగిచెర్ల వెంకటేశ్వర్లు, ధూళిపాళ వీరభద్రరావు,కమిటి సభ్యులు సింగరాజు మాలకొండేశ్వరరావు. మారెళ్ళ ఉమా కాంత్ . ఉప్పాల సుబ్బారావు. మాలకొండయ్య .హనుమంత రావు, ఎంసీకె రెడ్డి, రఘురామిరెడ్డి, తది తరులు పాల్గొన్నారు.



## శింగనమలలో 'యువత పోరు' పోస్టర్లు ఆవిష్కరణలో....
## వైఎస్ఆర్సిపి మాజీమంత్రి సాకే శైలజనాథ్



శింగనమల, శుభోదయం న్యూస్ : విద్యార్థులు, నిరుద్యోగుల పక్షాన నిలుస్తూ ఈనెల 12వ తేదీన అనంతపురంలో వైఎస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో 'యువత పోరు'శింగనమల మండల కేంద్రంలోని వాసవి కళ్యాణ మండపం నందు ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పోస్టర్లు ఆవిష్కరించారు వైయస్సార్సీపి మాజీమంత్రి సాకే శైలజనాథ్, మాజీ ఎంపీ పిడి రంగయ్య, ఎం వీరాంజనేయులు....కూటమి ప్రభుత్వంలో మోసపోతున్న విద్యార్థులు, యువతకు తోడుగా వైఎస్ఆర్‌సీపీ నిలుస్తుంది. ఈనెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం నుంచి 'యువత పోరు' ర్యాలీ ప్రారంభం అవుతుంది. సప్తగిరి సర్కిల్, సూర్యనగర్ రోడ్డు మీదుగా కలెక్టరేట్‌కు చేరుకుని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తాం. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ ప్రభుత్వం చేస్తున్న మోసంపై గళం విప్పుదాం..రాష్ట్రంలో టీడీపీ, బీజేపీ, జనసేన కలిసి కూటమి ప్రభుత్వం ఏర్పడి 9 నెలలైంది. ఇప్పటి వరకు ఒక్క హామీని కూడా అమలు చేయలేదు. ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లోనూ సరైన కేటాయింపులు చేయలేదు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను దారుణంగా మోసం చేశారు. వైయస్ రాజశేఖరరెడ్డి సీఎంగా ఉన్నప్పుడు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారు. ఈ పథకం ద్వారా ఎంతో మంది పేదలు ఉన్నత చదువులు అభ్యసించారు. డాక్టర్లు, ఇంజినీర్లుగా స్థిరపడ్డారు. వైయస్ జగన్ సీఎం అయ్యాక మరో అడుగు ముందుకు వేసి వసతిదీవెన పథకం కింద హాస్టల్ ఖర్చులు అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి తూట్లు పొడుస్తోంది. తక్షణం రూ.4,600 కోట్ల బకాయిలు చెల్లించాలి. ఫీజుల కోసం కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులపై ఒత్తిడి తెస్తున్నారు. ఎన్నికల్లో రూ.3 వేల నిరుద్యోగ భృతి, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారు. కానీ బడ్జెట్‌లో ఎక్కడా దీని ప్రస్తావన లేదు. వైయస్ జగన్ పాలనలో 17 మెడికల్ కాలేజీలకు శ్రీకారం చుడితే ఈ ప్రభుత్వం వాటిని ప్రైవేట్ పరం చేయడానికి సిద్ధమవుతోంది. కూటమి ప్రభుత్వ చర్యలను నిరసిస్తూ చేస్తున్న 'యువత పోరు'లో



అందరూ భాగస్వాములు కావాలి. మార్చి 12వ తేదీనే వైఎస్ఆర్‌సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని కూడా అనంతపురంలోని జెడ్పీ కార్యాలయం ఎదురుగా ఉన్న వైయస్ఆర్ విగ్రహం వద్ద జరుపుతాం. 'యువత పోరు'లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, విద్యార్థులు, నిరుద్యోగ యువత పెద్ద ఎత్తున తరలిరావాలని కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు నార్పల సత్యనారాయణరెడ్డి, గార్లదిన్నె నారాయణరెడ్డి, తరిమెల వంశీ గోకుల్ రెడ్డి, బొమ్మన శ్రీరామ్ రెడ్డి, చామలూరు రాజగోపాల్, గువ్వల శ్రీకాంత్ రెడ్డి, రఘునాథ్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఎంపీపీ యోగేశ్వరి, జడ్పిటిసిలు, సర్పంచులు, ఎంపీటీసీలు,ముఖ్య వైసీపీ నాయకులు, నూర్ మహమ్మద్, పూల ప్రసాద్, జెల్లీ గోపి యాదవ్, నల్లప్ప, కార్యకర్తలు పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సీపీ యువత పోరును విజయవంతం చేద్దాం..
## వైఎస్ఆర్సిపి ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్




శుభోదయం న్యూస్: ప్రతి నియోజకవర్గం నుంచి బాధిత విద్యార్థులు తరలి రావాలి. జిల్లా పార్టీ విద్యార్థి విభాగం నేతలు బాధ్యత తీసుకోవాలి. "కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అన్ని వర్గాల ప్రజలను మోసం చేసింది.. ముఖ్యంగా విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టింది.. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను ఆయా కాలేజీలకు చెల్లించకుండా చేతులు ఎత్తేయడంతో పేద విద్యార్థులు ఫీజులు కట్టలేక.. పరీక్షలు రాయలేక.. ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.. ఇవన్నీ కూటమి పార్టీలకు కనిపించవు.. అందుకే ఈ గుడ్డి ప్రభుత్వానికి కనువిప్పు కలిగించేలా మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 12న జరిగే యువత పోరును విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరికీ విజ్ఞప్తి చేస్తున్నా.." అంటూ వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చామలూరు రాజగోపాల్ పిలుపునిచ్చారు. అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 12వ తేదీన యువతపోరుపై నిరసన వ్యక్తం చేసి కలెక్టర్లకు వినతిపత్రాలు సమర్పించే కార్యక్రమానికి బాధిత విద్యార్థులను పెద్ద ఎత్తున తీసుకురావాలన్నారు. ఆ బాధ్యతలను పార్టీకి అనుబంధమైన విద్యార్థి విభాగం నేతలకి తమవంతు సహకారం అందిస్తానని, విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను కూడా ఈ యువతపోరులో భాగస్వామ్యం చేయవచ్చని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఆ కార్యక్రమం జరుగుతుందని, అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగే యువతపోరుకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఆ విషయాన్ని పార్టీలో ప్రతి ఒక్కరు గుర్తుంచుకుని యువతపోరును విజయవంతం చేయడానికి శక్తి వంచన లేకుండా పనిచేయాలని విన్నవించారు.

## చెంచులక్ష్మీపురంలో వృద్ధుని ఆత్మహత్య



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: బోగోలుమేజర్ పంచాయతీచెంచులక్ష్మిపురంలోసోమవారంబెజ్జంవెంకరెడ్డి (75 )ఇంటిలోనిఫ్యాన్ హుక్కుకుఉరివేసుకొనిమృతిచెందాడు.వెంక రెడ్డిపిల్లలువివిధప్రాంతాలలోస్థిరపడిఉన్నారు.భార్య చనిపోయినప్పటినుండిఒంటరిగాఉన్నక్రమంలోఖమ్మంజిల్లాకు చెందినఒకమహిళనుపనిమనిషిగాచేర్చుకున్నాడు.ఈమధ్యకాలంలో కొన్నిఆర్థికపరమైనఅంశాలలోవిభేదాలురావడంతోఆమెఉరివేసుకొని మృతిచెందింది. దాంతోమనస్థాపానికిగురి అయినవెంకరెడ్డికూడా సోమవారంఉరివేసుకున్నాడు. చుట్టుపక్కలవారుఇచ్చిన సమాచారంతోఇంటికివచ్చిన ఆయనకుమారుడుపెద్దిరెడ్డిఈ మేరకుపోలీసులకుఫిర్యాదు చేశాడు.బిట్రగుంటఎస్సై భోజ్యా నాయక్ మృతదేహాన్ని పోస్ట్ మా ర్టంకుతరలించికేసుదర్యాప్తు చేస్తున్నాడు.

## బాధితులకు న్యాయం చేయండి : ఎమ్మార్పీఎస్ నాయకులు




శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: కలెక్టరేట్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో పర్చూరు పోలీస్ స్టేషన్ నందు తాత్కాలికంగా నమోదు చేసిన క్రైమ్ నెంబర్ 165/2024 194 దీరూూ 30-11-2024 ని తక్షణమే %ూజ,ూ ౖ.ూ.ూ% అట్రాసిటీ మరియు 306 కేసుగా నమోదు చేయాలని కోరడం జరిగింది. 24-11-2024 తేదీన నవంబర్ నెలలో పోతకట్ల గ్రామం, పర్చూరు మండలం, బాపట్ల జిల్లా నందు పాగాల అలియాస్ కోట చైతన్యను అదే గ్రామానికి చెందిన బీసీ కులానికి చెందినవారు కొందరు ఒక ఫోన్ కాల్ వివాదంలో అపార్థం చేసుకొని చైతన్యాన్ని అసభ్య పదజాలంతో బూతులు తిట్టి తనని అవమానకరంగా బాధించగా, మనస్థాపానికి గురై పురుగుమందు సేవించి 28-11-2024 గుంటూరు ప్రభుత్వ హాస్పిటల్లో మరణించడం జరిగింది.వెంటనే పర్చూరు పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 165/2024 %ఖ/ూ 194 దీరూూ% అనుమానాస్పద మృతిగా 30-11-2024 నాడు నమోదు చేసినారు. ఐతే మృతురాలు గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఔట్ పోస్టు పోలీసులకు నన్ను మానసికంగా బూతులు తిట్టడం వల్లనే నేను మనస్థాపానికి లోనై పురుగుమందు తాగి చనిపోవాలని నిర్ణయించుకున్నారని స్పష్టంగా చెప్పడం జరిగింది. మరణ వాంగ్మూలంలో తన మరణానికి కారణమైన వారి పేర్లని స్పష్టంగా చెప్పడం జరిగింది. సదర్ కేసు విషయంలో,కేసుని ఆల్టర్ చేయకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తూ దాదాపుగా మూడు నెలల నుండి పర్చూరు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ తాత్సారం చేస్తూ జాప్యం చేయడం జరిగింది. ఈ విషయమై బాపట్ల డిఎస్పీ గారిని సంప్రదించగా వారు రిపోర్టుల పేరుతో ,సరైన విచారణ చేయకుండా మరింత సమయాన్ని వృధా చేస్తున్నారని, కావున తక్షణమే సంబంధిత అధికారులను ఆదేశించి కేసుని %ూజ,ూ% అట్రాసిటీ కేసుగా నమోదు చేసి చర్యలు తీసుకొని కేసు బాధితులకు కుటుంబానికి న్యాయం చేసేలా చూడాలని జాయింట్ కలెక్టర్ గారిని కలెక్టరేట్ నందు గ్రీవెన్స్ సెల్ లో వినతి పత్రం ఇవ్వడం జరిగింది.%వీౖూూ% నాయకులు మాట్లాడుతూ బాధితులకు న్యాయం జరగని పక్షాన భవిష్యత్తులో కార్యాచరణ రూపొందించుకొని పై పోలీస్ అధికారులకు, హెూం శాఖ మంత్రివర్యులు దృష్టికి, ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా అధ్యక్షుడు బుడంగుంట్ల లక్ష్మీ నరసయ్య మాదిగ,%వీౖూూ% బాపట్ల జిల్లా అధ్యక్షుడు దుడ్డు వందనం మాదిగ, బాపట్ల పట్టణ అధ్యక్షులు తాళ్లూరు రాజేష్ మాదిగ,పాగాల జాన్ ధూపాటి వెంకటేష్ , పందిల డేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

## అవయవ దానం పై అవగాహన అవసరం : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: అవయవ దానం పై అవగాహనతో ముగ్గురి ప్రాణాలు నిలబెట్టిన వరలక్ష్మి మరణం లోను జీవించే ఉంటారని, అటువంటి మహిళ బాపట్ల ప్రాంత వాసి కావటం గర్వకారణం గా ఉందని శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన బాపట్ల వివేకానంద కాలనీకి చెందిన మహిళ కొపనాతి వరలక్ష్మి మృత్యువుతో పోరాడి అలసిపోయారు. బతికే అవకాశం లేని విషాదకరమైన సమయంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న సాహసోపేతమైన అవయవదానం ముగ్గురి ప్రాణాలు నిలబెట్టడం ఎంతో సంతోషంగా ఉన్నా, వరలక్ష్మి కన్నుమూయటం కలచి వేస్తుందని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు అన్నారు. అచేతనావస్థలో ఉన్నా మరొకరి ప్రాణాలు నిలబెట్టగలిగితే అంతకంటే గొప్ప విషయం మరొకటి ఉండదన్నారు. చనిపోయినా మరొకరిలో జీవించే వరాన్ని ప్రసాదించటం కొద్ది మందికి మాత్రమే అటువంటి అవకాశం దక్కుతుందన్నారు. మరణం నుంచి జననంలోకి వచ్చి ఎందరికో పునర్జన్మనివ్వటం ఒక మహా సంకల్పంగా నిలిచిపోతుందని నరేంద్ర వర్మ అన్నారు. ఇటువంటి మహా దానమైన అవయవదానంలో వరలక్ష్మి కుటుంబం తీసుకున్న ఈ నిర్ణయం ప్రతి ఒక్కరిలో స్ఫూర్తి నింపాలని అన్నారు. అవయవ దానం పై అవగాహన పెరగాలన్నారు.

## అరుణాచల ఫౌండేషన్ 5000 రూపాయలు ఆర్థిక సహాయం



శుభోదయం న్యూస్, బాపట్ల జిల్లా: బాపట్ల జిల్లా బాపట్ల మండలం అడవి పంచాయితీ,కృపా నగర్ గ్రామం లోనివాసం ఉంటునటువంటి ఏరిపిల్లి రమణమ్మఇటీవల కాలంలో ఐదు నెలలుగా అనారోగ్యం తో బాధపడుతుంది ఏ విధమైన తిండి తినలేక తిన్నది వాంతులు అవుతూ అనారోగ్యంతో మంచాన పడి ఉండటం వల్ల ఆసుపత్రుల చుట్టూ తిరిగి ఉన్న డబ్బులన్నీ అయిపోయి మందులు తీసుకోవటానికి కూడా డబ్బులు లేక గత నెలలో మందులు కూడా తెచ్చుకోలేని పరిస్థితుల్లో ఉన్న వారి కుటుంబం గురించి గోగు శివ ,అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్, వారి దృష్టికి తీసుకురాగా,అరుణాచలేశ్వరఆర్గనైజేషన్ సభ్యులు అందరూ కలిసి, వారికి మందుల ఖర్చు నిమిత్తం ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది,ఈ కార్యక్రమంలోకొండపాటూరు అనిల్ కుమార్ కొండపాటూరు గోపి,గోగు శివ,షేక్ అఫ్జల్ ,షేక్ ఇబ్రహీం సాల్మోను పాల్గొన్నారు,విషయం తెలుసుకున్న వెంటనే స్పందించి బాధితురాలుకి మందుల నిమిత్తం ఐదు వేల రూపాయలు అందించినందుకు, అరుణాచలేశ్వర ఆర్గనైజేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు గోగు శివ.

## విద్యుత్ ప్రమాదానికి గురైన బాధితునికి ఆర్థిక సాయం
## మానవత స్వచ్ఛంద సేవా సంస్థ




సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్) :- మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సింగరాయకొండ శాఖ వారి ఆధ్వర్యంలో ఇటీవల పాకల గ్రామంలో విద్యుత్ ప్రమాదానికి గురైన సుమంత్ కు 15 వేల రూపాయలు నగదును ఆర్థిక సాయంగా అందజేశారు.వివరాల్లోకి వెళ్లగా పాకాల గ్రామానికి చెందిన సుమంత్ విద్యుత్ పనులు చేస్తుండగా ప్రమాదం శాత్తు షాక్ కు గురై శరీరంలో సగభాగం కాలిపోయిన సంగతి విధితమే.ఈరోజు మానవత సభ్యులు పాకలకు వెళ్లి బాధితుని పరామర్శించి తమవంతుగా పదిహేను వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. బాధితుని శరీరం కాలిపోయిన స్థితిని చూసి చలించిన వారు మిగతా మానవతా సభ్యులు సహకారంతో వచ్చేవారం కూడా కొంత మొత్తం ఆర్థిక సాయంగా ఇస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.కార్యక్రమంలో ఆ సంస్థ సభ్యులు మహంకాళి నరసింహారావు, కోటపాటి నారాయణ, గంజి సుబ్బారావు, ఎంవి రత్నం, పాకల కోటేశ్వరరావు న్యాయవాదులు బక్కమంతుల వెంకటేశ్వర్లు మరియు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను
## ఆశీర్వదించిన శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్.





దోర్నాల మండల రిపోర్టర్ %ఃౖ% ఆవులయ్య ( శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్ద దోర్నాల మండలం పడమటి బొమ్మలాపురం గ్రామంలో వైయస్సార్ సీపీ ఎస్సీ నాయకులు వినుకొండ యేసులు కుమారుడి వివాహ మహెూత్సవంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆంధ్ర రాష్ట్ర అధికార ప్రతినిధి ఎర్రగొండపాలెం శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ సోమవారం పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వినుకొండ యేసులు కుటుంబ సభ్యులు పడమటి బొమ్మలాపురం గ్రామ ప్రజలు ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ కు పూలమాలలతో శాలువలతో ఘనంగ సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మాట్లాడుతూ తాటిపర్తి చంద్రశేఖర్ సార్ మా జీవితాల్లో వెలుగు నింపడానికి వచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దోర్నాల మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గంట వెంకటరమణారెడ్డి సింగా ప్రసాదు దోర్నాల మండల పాస్టర్స్ అధ్యక్షుడు చాట్ల గంగయ్య సుధాకర్ పెద్ద బొమ్మలాపురం గ్రామ ప్రజలు ఎస్సీ నాయకులు వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులు
## కొప్పరపు సత్యాలును సన్మానించిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్):కనిగిరి పట్టణంలోని శ్రీ షిరిడి సాయిబాబా దేవస్థానం నూతన అధ్యక్షునిగా ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ నాయకుడు కొప్పరపు సత్యాలు ఏకగ్రీవంగా ఎన్ని కావడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. దేవస్థాన అభివృద్ధికి ఆయన పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు కొలిపర్తి మారుతి కుమార్, వెలుగూరి చంద్ర,ఐవి నారాయణ, మామిడి రమేష్, ఓలేటి చిన్న, కోట సురేష్ బాబు, యువరాజు తదితరులు రులు పాల్గొన్నారు.



# శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ కు గంట వెంకటరమణారెడ్డి ఘన సన్మానం



దోర్నాల మండలం రిపోర్టర్- ఆవులయ్య ( శుభోదయం న్యూస్ ):ఈ రోజు 10.03.2025 న యర్రగొండపాలెం నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారు దోర్నాల మండలంలో అనేక కార్యక్రమాలలో పాల్గొనటానికి వచ్చిన చంద్రశేఖర్ సార్ ని మర్యాదపూర్వకంగా కలిసి దోర్నాల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ గా రెండోసారి కూడా గంట వెంకట రమణారెడ్డి గారికి ఇచ్చిన సందర్భంగా శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ సార్ కి కృతజ్ఞతలు తెలిపిన దోర్నాల మండల గంట వెంకట రమణారెడ్డి అలాగే దోర్నాల మండలంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు శ్రీ తాటిపర్తి చంద్రశేఖర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు

## సింగరాయకొండ రెవెన్యూ కార్యాలయ వద్ద ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ స్టాల్ ప్రారంభం



సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్ ):- ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, ఎటువంటి రసాయనాలు లేకుండా సేంద్రియ ఎరువులతో పండించిన ఆకుకూరలు, కూరగాయలు, పండ్ల విక్రయ స్టాల్‌ను సింగరాయకొండ మండల రెవెన్యూ కార్యాలయం వద్ద ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్వో టీ . రవి, ఎంపీడీఓ జయమని, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ ఏ డి ఏ నిర్మల, ఎం ఏ ఓ సుదాకర్, మండల సమాఖ్య ఏపిఎం భాగ్యలక్ష్మి, ప్రకృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ ఏ . వెంకటరమణ, ఐ సి ఆర్ పి సభ్యులు హాజరై స్థానిక రైతుల ద్వారా పండించిన ఉత్పత్తులను కొనుగోలు చేశారు.ప్రతి సోమవారం ఈ విక్రయ స్టాల్‌ను ఏర్పాటు చేస్తామని, ఆరోగ్యవంతమైన కూరగాయలు, ఆకుకూరలు, పండ్లు తినడం ద్వారా ప్రజలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని అధికారులు సూచించారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## కనిగిరి షిర్డీ సాయిబాబా దేవస్థానం అధ్యక్షులుగా కొప్పరపు సత్యాలు

### తన తండ్రి స్ఫూర్తితో దేవస్థాన అభివృద్ధికి తోడ్పడతాను. సత్యాలు





కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): కనిగిరి షిరిడి సాయిబాబా దేవస్థానం అధ్యక్షునిగా కొప్పరపు సత్యాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం స్థానిక సాయిబాబా ఆలయంలో దేవస్థాన కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన పాలకవర్గం ఎన్నికకు తీర్మానం చేశారు. ఈ తీర్మానంలో ప్రముఖ వ్యాపారవేత్త తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పరపు సత్యాలు ను ఏకగ్రీవంగా దేవస్థాన అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. పాత పాలకవర్గంతో పాటు శాశ్వత ఉభయదాతలు సాయిబాబా భక్తులు, అధ్యక్షునిగా ఎన్నికైనందుకు అభినందించారు. షిరిడి సాయిబాబా అధ్యక్షులుగా ఎన్నికైన కొప్పరపు సత్యాలు మాట్లాడుతూ, ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబా భక్తులు తనపై నమ్మకంతో అధ్యక్షులుగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. నా శాయశక్తుల దేవస్థానాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తానని ఆయన అన్నారు. తన తండ్రి కోటేశ్వరరావు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన అధ్యక్షునిగా ఎంతో కృషి చేశారని ఆయన స్ఫూర్తితో సాయిబాబా దేవాలయాన్ని మరింత అభివృద్ధి చేస్తానని ఆయన అన్నారు. అధ్యక్షులుగా ఎన్నికైనందుకు కనిగిరి ఆర్యవైశ్య ప్రముఖులు కోట సురేష్, ఓలేటి చిన్న, మారుతి, యువరాజ్, పలువురు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వాసవిసత్ర సముదాయాల అధ్యక్షులు దేవకీ వెంకటేశ్వర్లు, కేటీఆర్ స్కూల్ చైర్మన్ కుందురు తిరుపతి రెడ్డి గారు శుభాకాంక్షలు తెలిపారు.

## సోమరాజుపల్లి చెత్త నుండి సంపద కేంద్రంలో ఎర్త్‌వార్మ్‌ల విడుదల



సింగరాయకొండ, మండల రిపోర్టర్ - పసుమర్తి జాలయ్య (శుభోదయం న్యూస్):- సోమరాజుపల్లి, గ్రామ పంచాయతీ పరిధిలోని చెత్త నుండి సంపద కేంద్రంలో ఎర్త్‌వార్మ్‌లను విడుదల చేశారు. ఈ కార్యక్రమం సేంద్రీయ వ్యర్థాలను పునర్వినియోగ పరచడం ద్వారా ఉత్తమ ఎరువుగా మార్చే ప్రయత్నంలో భాగంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వేల్పుల సింగయ్య, శీలం సుబ్రహ్మణ్యం, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు పంచాయతీ విస్తరణ అధికారి శ్రీ టీ. సుధాకర్ రావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో ఎర్త్‌వార్మ్‌లు కీలకపాత్ర పోషిస్తాయని, ఈ ప్రయత్నం గ్రామ పర్యావరణానికి మరియు వ్యవసాయ అభివృద్ధికి దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.

# రెవెన్యూ అధికారులు లోపం వల్ల పురుగులు మందు తాగిన రైతు



వెంకటగిరి, నియోజకవర్గం ఇంచార్జ్ - విసీ సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): తిరుపతి జిల్లా బాలయపల్లి మండలం కాట్రూగుంట పంచాయతీలోని కరిమిలిగుంటలో జరిగిన ఓ భూ వివాదం రెవిన్యూ అధికారులపై తీవ్ర విమర్శలకు రేకిస్తుంది.విరాళాకెళ్తే బాలయపల్లి మండలం కాట్రూగుంట పంచాయతీలోని కరిమిలిగుంట లో సెర్వే నెంబర్ 21/9లో పాటూరు గోపాలయ్య చెందిన 48 సెంట్ల పట్టా భూమిని అదే గ్రామానికి చెందిన రఘురామయ్య అనే వ్యక్తి కి వి ర్ ఓ మేకలయ్య ఫార్జరీ సంతకాలు ద్వారా సదరు భూమిని రఘురామయ్య అనే వ్యక్తి పేరుమీద రెవిన్యూ రికార్డులోకి ఎక్కించాలని చూడడంతో పాటూరు గోపాలయ్య తీవ్ర మనస్తాపానికి లోనై పురుగుల మందు తాగడంతో హుటుహుటిన గోపాలయ్య ను వేంకటగిరి లోని సంజీవరాయుడు హాస్పిటల్స్ కు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం తిరుపతి తీసుకెళ్లాలని చూసించారు డాక్టర్ . దీనితో కుటుంబ సభ్యులు తిరుపతిలోని డి . బి. ఆర్ హాస్పిటల్స్ తరలించారు. పురుగుమందు 100 ఎంల్ తాగడం వల్ల పరిస్థితి విషమించడంతో గోపాలయ్యను %×జఖ% లో పెట్టి శికిత్స అందిస్తున్నారు. ఈ సందర్భంగా గోపాలయ్య కుమారుడు శివ క్రిష్ణ మాట్లాడుతూ సెర్వే నెంబర్ 21/ 9 లో మా నాన్న పేరుతొ ఉన్న 48 సెంట్ల పట్టా భూమిని వి ఆర్ ఓ మేకలయ్య మా చిన్నాన్న అయినా రఘురామయ్య పేరుమీద రెవిన్యూ రికార్డు లోకి ఎక్కిచాలని వి ఆర్ ఓ మేకలయ్య ప్రయత్నం చేయడంతో విషయం తెలుసుకొన్న మా నాన్న గోపాలయ్య వి ఆర్ ఓ ను అనేక సార్లు 21/9లో ఉన్న పొలం మాది అని మీరు నా పేరు తో పోర్జరీ సంతకాలు సృష్టించి 48

సెంట్లను రఘురామయ్య పేరును ఎక్కించడం దుర్మార్గమని అడగగా వి ఆర్ ఓ మేకలయ్య నేను చేసేదే సేసేదని నీకు దిక్కు ఉన్న చోట చెప్పుకోమని చెప్పడంతో తీవ్ర మనస్తాపానికి గురైన మా నాన్న బాలయ్యపల్లిలో పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డడని దీనికి కారణం వి ఆర్ ఓ మేకలయ్య కారణమని దీనిపై పై అధికారులు విచారణ జరిపించి వి ఆర్ ఓ సస్పెండ్ చేయాలనీ కోరారు. %×జఖ% లో మా నాన్న కోన ఉపిరితో కొట్టుకొంటున్నాడని వారం గడిస్తే గాని ఏమి చెప్పలేమని డాక్టర్స్ చెవుతున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా ఈ భూ వివాదం కోర్ట్ లో ఉందని అయినా వి ఆర్ ఓ 48 సెంట్ల భూమిని రఘురామయ్య పేరుమీద ఎక్కించాలని చూస్తున్నారని. మాకు ఎవరు లేకపోవడంతో అందరు కలసి పట్టా పొలానే పోర్జరీ చేసి రఘురామయ్య పేరును రెవిన్యూ రికార్డులోకి ఎక్కించాలని చూస్తున్నారని ఇకనైనా పై అధికారులు స్పందించి మాకు న్యాయం చేసి అక్రమాలకు పాల్పడుతున్న వి ఆర్ ఓ మేకలయ్య ను సస్పెండ్ చేయాలని కోరారు.

# యువత పోరు విజయవంతం చేయండి



వెంకటగిరి, నియోజకవర్గం ఇన్చార్జ్ - విసి సుబ్బరాయుడు (శుభోదయం న్యూస్): మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు మార్చి 12వ తేదీ బుధవారం నిర్వహించనున్న యువత పోరు కార్యక్రమాన్ని వైఎస్ఆర్సిపి శ్రేణులు, యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని విజయవంతం చేయాలని పట్టణ వైఎస్ఆర్సిపి కన్వీనర్ పులి ప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక నేదురుమల్లి నివాసంలో సోమవారం యువత పోరు పోస్టర్లు ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు, నిరుద్యోగులు,యువత పాల్గొనాలని తెలియజేశారు.వసతి దీవెన కింద ఇవ్వాల్సిన నిధులు, ఎన్డీఏ కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000/-లు భృతి ఇవ్వాలని, కొత్త మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ ప్రయత్నాలను ఉపసంహరించుకొని, పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచాలని డిమాండ్లపై ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు డక్కిలి మండలం ఇంచార్జ్ చింతల శ్రీనివాస్ రెడ్డి ఆరి శంకరయ్య ఎం ఏ నారాయణ ,సుబ్బారావు, రాజారెడ్డి నాయకులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో జరిగే జనసేన ఆవిర్భావ దినోత్సవానికి ప్రతి జన సైనికుడు కదలిరావాలి మండల అధ్యక్షులు పసుపులేటి పిలుపు



శుభోదయం న్యూస్, జీలుగుమిల్లి : పిఠాపురంలో ఈనెల 14న జరగనున్న జనసేన ఆవిర్భావ దినోత్సవం కోసం జనసైనికులు భారీగా కదలి రావాలని జనసేన భవిష్యత్తును తట్టిలేపే ఈ మహాసభను విజయవంతం చేయాలని జీలుగుమిల్లి మండలం నుంచి కార్యకర్తలు భారీ ఎత్తున తరలిరావాలని మండల అధ్యక్షుడు పసుపులేటి రాము పిలుపునిచ్చారు. పార్టీకి బలం చేకూర్చాలంటే ప్రతి కార్యకర్త ముందుకు రావాలని జనసేన పార్టీ ప్రజల భవిష్యత్తు కోసం, మార్పు కోసం పోరాడుతోందని ఆ పోరాటంలో ప్రతి జన సైనికుడు భాగస్వామి కావాలని పసుపులేటి రాము హితవు పలికారు. “ఇది కేవలం ఆవిర్భావ దినోత్సవం మాత్రమే కాదు, జనసేన బలాన్ని, మన అంకితభావాన్ని నిరూపించే వేదికని పసుపులేటి రాము అన్నారు. వెనుకడుగు వేసే అవకాశం లేదని ప్రతి కార్యకర్త ఓ సైన్యం లా పిఠాపురం వైపు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఛలో పిఠాపురం మహాసభలో పార్టీ భవిష్యత్తును నిర్ణయించే కీలక ప్రకటనలు వచ్చే అవకాశం ఉందని అందుకే ఒక్కొక్కరుగా కాకుండా వేలాదిగా ఈ ఆవిర్భావ దినోత్సవానికి భారీగా తరలిరావాలని పసుపులేటి రాము సూచించారు. ఈ సభను అఖండ విజయంగా మలిచి జనసేన శక్తిని ప్రపంచానికి చాటాలని ఆయన అన్నారు. జనసేన అధినేత “పవన్ కళ్యాణ్ నాయకత్వంలో నూతన రాజకీయ మార్గం సిద్ధమవుతోందని ఆ మార్పుకు మనం భాగస్వాములం కావాలని ఛలో పిఠాపురం మహాసభకు హాజరై జనసేన గళాన్ని మరింత బలంగా మార్చాలని పసుపులేటి రాము స్పష్టం చేశారు.

# ఏలూరు ఎంపీని కలిసిన ఎంపిటిసి నాలి శ్రీను



శుభోదయం న్యూస్, జీలుగుమిల్లి : ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించిన యాదవ్ ఆత్మీయ సమావేశానికి పోలవరం నియోజకవర్గం నుంచి పలువురు యాదవులు భారీగా తరలి వెళ్లారు. ఈ సమావేశంలో యాదవుల సంక్షేమ అభివృద్ధికి సంబంధించి చర్చించినట్లుగా పి అంకంపాలెం ఎంపీటీసీ నాలి శ్రీను అన్నారు. యాదవులంతా ఐకమత్యం గా ఉండాలని అలాగే ఎటువంటి సమస్యలు వచ్చిన ఐకమత్యం గా తీర్చుకుందాం అంటూ సమావేశంలో ప్రకటించినట్లుగా వెల్లడించారు. రానున్న రోజుల్లో యాదవులకు మంచి భవిష్యత్ ఉంటుందని ఆశ భావం వ్యక్తం చేసారు. పోలవరం నియోజకవర్గం నుంచి ఏడు మండలాల ముఖ్య నాయకులు యాదవులు ఎదుర్కొంటున్న సమస్యలను సవదృష్టికి తీసుకు వెళ్లినట్లుగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శీలం వెంకటేశ్వరరావు, పేరుబోయిన దామోదరం, చెన్నారావు, కరేటి అప్పారావు, జమ్ము కృష్ణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జనాలతో కిక్కిరిసిన జగదాంబ ఉత్సవ ప్రాంగణం





శుభోదయం న్యూస్, జీలుగుమిల్లి : జీలుగుమిల్లి మండల కేంద్రంలో వేంచేసి ఉన్న శ్రీ జగదాంబ అమ్మవారి 68 వ వార్షికోత్సవ సంబరాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ జాతరలో మూడో రోజు పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు, ఏజెన్సీ టైగర్ కరాటం రాంబాబు, జనసేన అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, జనసేన ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ ఉత్సవ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. ఎమ్మెల్యే చేతుల మీదుగా జరిగే ఈ జాతరకు ప్రజలు ఎన్నడూ లేని విధంగా భారీగా తరలివచ్చారు . ఈ ఉత్సవాలకు వచ్చిన ప్రేక్షకులకు జబర్దస్త్ నటులు హైపర్ ఆది, ఆటో రాంప్రసాద్, బుల్లెట్ భాస్కర్, నరేష్, ఫైమా, పలువురు జబర్దస్త్ నటులు ఉత్సవ ప్రాంగణాన్ని అలరించారు. ఈ 67 సంవత్సరాలు చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పోలవరం ఎమ్మెల్యే చేతుల మీదుగా అమ్మవారి ఉత్సవాలు ఎంతో ఘనంగా ఏర్పాటు చేశారని మండలంలోని ప్రజలు అభినందించారు. అనంతరం పోలవరం డిఎస్ పి వెంకటేశ్వరరావు కు, సీఐ బాల సురేష్ బాబు, జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం, టీ నర్సాపురం, ఎస్ ఐ లకు ఘనంగా ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో జగదాంబ ఆలయ కమిటీ చైర్మన్ చిర్రి వెంకటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, టిడిపి మండల అధ్యక్షులు సుంకవల్లి సాయి, బిజెపి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అత్యంత వైభవంగా లక్ష్మీ నరసింహా స్వామి విగ్రహాపునః ప్రతిష్ట ఆచార్య పిఠాధిపతి శ్రీరామ చంద్ర రామానూజీయర్ స్వామీ పర్యవేక్షణలో విగ్రహ ప్రతష్ట.



శుభోదయం న్యూస్, పోలవరం ప్రతినిధి : పోలవరం మండలం గూటాల గ్రామంలో స్వయంభూ గా వెలసిన శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ,పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ శ్రీ క్రోధి నామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ దశమి తత్యాల ఏకాదశి తిథి పునర్వసు నక్షత్రయుక్త వృషభ లగ్నమందు వేద పండితుల మంత్రోచ్చారణ నడుమ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ జీర్ణోద్ధరణ పునః ప్రతిష్ఠ కార్యక్రమం ఆలయ కమిటీ చైర్మన్ సింహాద్రి ప్రసాద్ ఆధ్వర్యంలో వేదాంత పండితులు, వేదాంత సిద్ధాంత ఆచార్య పరమహంస పరివ్రాజాకాచార్య



ఉభయ వేదాంత ప్రవర్తకచార్య శ్రీభావ్య కార సిద్ధాంత ఆచార్య పిఠాధిపతి శ్రీ దండి శ్రీరామచంద్ర రామానూజ జీయర్ స్వామీ పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిగింది. అదేవిధంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ ఆంజనేయ స్వామి, మణవాళము మునులు, ద్వారపాలకులు మరియు ధ్వజస్థంభ, బలిపీఠములు నూతనంగా పునప్రతిష్టించారు.భారీ సంఖ్యలో చేరిన భక్తులతో గోవిందుని నామస్మరణతో ఆలయ ప్రాంగాణం మార్మోగింది. సుమారు పదివేల మందికి పైగా భక్తులు పాల్గొని పున ప్రతిష్ట కార్యక్రమాన్ని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయానికి విచ్చేసిన భక్తులకు కమిటీ సభ్యులు భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎపి ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, మోడియం శ్రీనివాస్, మాజీ డిసిసి చైర్మన్ కరాటంరాంబాబు, పోలవరం ఎంపిపి సుంకర వెంకట రెడ్డి, పట్టిసీమ ఆలయ ఈఓ చాగంటి సురేష్ నాయుడు,పోలవరం సిఐ బాలసురేష్, ఎస్ఐ పవన్ కుమార్,బిజెపి నాయకులు కరిబండి నాగరాజు, గూటాల సొసైటీ అధ్యక్షులు సుంకర అంజిబాబు, జల్లేపల్లి శివరామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.